సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,3 మార్చి 2024

సమర్థవంతంగా ఎన్నికల విధులు

- ఈఆర్వో జె.వెంకటరావు ఆదేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో వివిధ విభాగాల్లో నియామకమైన ఎన్నికల సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు కోరారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో శనివారం సాయంత్రం మోడల్ కోడ్‌ఆఫ్ కాండక్ట్, ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టిక్స్ సర్వేలైన్స్ బృందాలు, వీడియో సర్వేలైన్స్ బృందాలు, పోలీస్ సెక్టార్ ఆఫీసర్లు, ఐటి బృందాలకు ఎన్నికల విధులపై శిక్షణనిచ్చారు. డిఎస్పీ కె.హనుమంతరావు, డిఎల్‌డీవో ప్రసాదరావు తోపాటు సెక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు హాజరయ్యారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమితులైన సిబ్బందికి మాస్టర్ ట్రైనర్లు శిక్షణ నిర్వహించారు. ఎన్నికలు జరిగే రోజున, అంతకుముందు చేపట్టాల్సిన విధులు, బాధ్యతలను వివరించారు. ఈ సందర్భంగా ఈఆర్వో వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా విధినిర్వహణలో ఉండే సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి లోటుపాట్లు, సమస్యలకు ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని, సూచించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఏఈ ఆర్వోలు హరిదాసు, నాగశాస్త్రులు, ఆర్వో డిటి నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

స్థలం-ఇల్లు-రిజిస్ట్రేషన్ విప్లవాత్మక నిర్ణయం

- సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి
- ఉప్పాడలో 889 మందికి ఇళ్ళ పట్టాలు
- పాల్గొన్న ఎమ్మెల్సీ, కౌడ చైర్‌పర్సన్, ఏడీసీ

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : అర్హత కలిగిన ప్రతీ ఒక్క లబ్ధిదారునికి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించడంతోపాటు రిజిస్ట్రేషన్లు కూడా చేసి అప్పగించే విధానం దేశంలో ఎక్కడాలేదని సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ఈ విధానం విప్లవాత్మకమైనదన్నారు. స్థానిక ఉప్పాడ కొత్తపల్లిలో 10,11,12 డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు సుమారు 23 ఎకరాల లేఅవుట్‌లో 889 మందికి శనివారం ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగాలబ్ధిదారులకుకేటాయించిన స్థలాలు, కొమరగిరి లో నిర్మిస్తున్న ఇళ్ళను బస్సులలో తీసుకువెళ్ళి చూపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది అక్కాచెల్లెమ్మల ముఖంలో సంతోషం వెల్లివిరియాలనే లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ళస్థలాలను మహిళలపేరుతోనేజారీ చేస్తున్నారన్నారు. పట్టాలు పొందిన మహిళలందరికీ తమ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వచ్చిన వెంటనే శరవేగంగా గృహనిర్మాణాలు చేపట్టి 18 నెలల వ్యవధిలో స్వగృహప్రవేశం చేయించి సొంతింటి కలను

నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీకర్రిపద్మశ్రీ,కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డిచంద్రకళాదీప్తి,అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహా రావు, కార్యదర్శి ఎం.ఏసుబాబు, మాజీ మేయర్, వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎఎంసీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి,మాజీడిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, ఐటిసెల్ చైర్‌పర్సన్ కృష్ణప్రియ, పలువురుమాజీకార్పొరేటర్లు,స్థానికనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల కోసం పవన్... పవన్ కోసం నేను

- ప్రజల కోసం తన కష్టార్జితాన్ని పంచిపెడుతున్న పవన్
- రాజవైభోగాలను వదులుకుని ప్రజల కోసం పోరాటం
- నా ప్రాణం ఉన్నంతవరకూ పవన్‌తోనే

అమలాపురం, మేజర్ న్యూస్ : అతను ప్రజల కోసం అహర్నిహం ఆలోచించే వ్యక్తి. తన కష్టార్జితాన్ని ప్రజల కోసం ఖర్చు పెడుతూ, ప్రజల కొరకు తన రాజవైభోగాలను వదులుకుని, అవమానాలు, అవహేళనలు ఎదుర్కొంటూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న వ్యక్తి. అతను మరెవరో కాదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్. మేము సైతం పవన్ కోసం అంటూ ఎంతోమంది పవన్ కళ్యాణ్ కోసం జనసేన జెండాతో కదం తొక్కుతున్నారు. అటువంటివారిలో ఒకరు అమలాపురంనకు చెందిన ముత్యాల మణమ్మ. 70 పదుల వయస్సులో కూడా ఆమె ఎండలు లెక్కచేయకుండా, అలుపెరగకుండా జనసేన జెండాతో రోడ్డుపై సాగుతూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ వయసులో ఎందుకమ్మా మీకీ కష్టాలు అంటే ఆమె చెప్పిన మాటలు వింటే ఎవ్వరైనా చేతులెత్తి నమస్కరించాల్సిందే. 'నా వయస్సు 70 ఏళ్ళు. ఇప్పటివరకు ఎంతో మంది రాజకీయ నాయకులను చూసాను. అందరూ వారి కుటుంబాల కొసం, వారి కార్యకర్తల కొసం పనిచేశారు

గాని మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రజల కొసం తన కష్టార్జితాన్ని పంచిపెడుతూ, రాజవైభోగాలని వదులుకుని, ఎన్నో అవహేళనలు, అవమానాలు భరిస్తూ మన కొసం వచ్చాడు కదా పవణ్ కళ్యాణ్ గారు.. ఆయనకోసం నా జీవితకాలంలో చివరి రోజు వరకు పని చేసి ఆయనను నేను కలలు కన్న స్థానంలో చూడడానికి మాత్రమే నేను వచ్చాను' అన్న ఆమె మాటలుమరింతమందికిఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయనడంలో సందేహం లేదు.

రాష్ట్ర అభివృద్ధి టిడిపి జనసేన పార్టీలతోనే

- టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీని, అధినేత చంద్రబాబు నాయుడుని విమర్శించే అర్హత స్టాలిన్ బాబుకు లేదని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దాసరి వీర వెంకట సత్యనారాయణ మండిపడ్డారు. ఇటీవల వైకాపాలో చేరిన నేలపూడి స్టాలిన్ బాబు చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీపై పలు విమర్శలు చేయడం తగదన్నారు. పుల్లేటికుర్రు ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జెండా మోయకపోయినా, ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించిన విషయాన్ని మరిచి పార్టీని, పార్టీ అధినేతపై విమర్శలు చేయడం దారుణమన్నారు. వైకాపా పాలనలో దళితులపై దాడులు జరిగినా, దళిత సంక్షేమ పథకాలు రద్దు చేసినా మాట్లాడని నీవు తెలుగుదేశం పార్టీపై విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందిన నీవు నియోజవర్గంలో కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లి ప్రజలకు కనపడుకుండా ఉన్నావన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ఇప్పుడు మరలా వచ్చి వైకాపా కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీని, అధినేత చంద్రబాబుపై విమర్శ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీపై గాని చంద్రబాబుపై గాని విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటు చేయడం స్వాగతిస్తున్నామని, అలాగే అంబేద్కర్ విదేశీ విద్య పేరు మార్చినప్పుడు ఏం మాట్లాడుకుండా ఉండడమేమిటని ప్రశ్నించారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ అధికారం చేపడుతుందని, రాష్ట్ర అభివృద్ధితోపాటు ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని అన్నారు.

పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

- పల్స్ పోలియో ర్యాలీలో ఐటీడీఏ పీవో

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే వైద్యాధికారులను ఆదేశించారు. రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయం నుండి పల్స్ పోలియో ర్యాలీ ఐటీడీఏ పీవో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని, మొదటి రోజు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలియో బూత్‌ల్లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, అదేవిధంగా మరో రెండు రోజులపాటు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ప్రతీ ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పోలియో రహిత గ్రామాలు చేసే విధంగా ప్రతీ ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పిల్లల తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించే విధంగా వైద్య సిబ్బందికి సహరించాలన్నారు. పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఐదు సంవత్సరాలలోపు పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు వైద్యాధికారులు, ఏయన్‌యం లు ర్యాలీ నిర్వహించి పోలియో నివారణపై నినాదాలతో మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శిరీష, రాధిక, వినోద్ కుమార్, పవన్, ఎంపిహెచ్ఓ పీటర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మలేరియా వర్కర్లు పాల్గొన్నారు.

రహస్య నిఘా మరింత విస్తృతం చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ ప్రక్రియ పిండ లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లపై డికాయ్ ఆపరేషన్లతో రహస్య నిఘా మరింత విస్తృతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య అధికారులను ఆదేశించారు.

శనివారం సాయంత్రం కలెక్టరేట్ కోర్టు హాలులో పిసి, పిఎన్డిటి చట్టం అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లాలో క్రొత్తగా ఒక ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటకు అనుమతి, రెండు సెంటర్ల రిజిస్ట్రేషన్ రెన్యూవల్ కొరకు అందిన ధరఖాస్తులపై క్షేత్రాధికారుల పరిశీలన నివేదికలను సమీక్షించి కమిటీ ఆమోదం తెలిపింది. అలాగే సెంటర్ల చిరునామా, యంత్రాలు, సిబ్బంది కి సంబందించిన మార్పులు, సెంటర్ల మూసివేతకు అనుమతి కోరుతూ అందిన 9 ధరఖాస్తులకు అంగీకారం జారీ చేసింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆడ శిశువుల పట్ల వివక్ష ధోరణి సమాజంలో అక్కడక్కడా ఇంకా కొనసాగుతోందని, దీనిని పూర్తిగా అరికట్టేందుకు పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ చట్టంలో నిర్దేశించిన అంశాలను జిల్లాలోని అన్ని స్కానింగ్ సెంటర్లు ఖచ్చితంగా పాటించేలా మరింత నిశిత పర్యవేక్షణ పాటించాలని కోరారు. గడచిన రెండు నెలల్లో డివిజనల్ స్థాయి అధికారులు స్కానింగ్ సెంటర్లపై 8 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించారని, జిల్లాలో ఆడ శిశు జననాల గణాంకాలను విశ్లేషించి తక్కువ స్థాయిలో ఉన్నట్లు గమనించిన ప్రాంతాల్లో ఈ రహస్య కార్యకలాపాలను మరింత ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. చట్టం పటిష్ట అమలుతో పాటు, లింగ వివక్ష ధోరణలను సమూలంగా రూపుమాపేందుకు సమాజ దృక్పథంలో మార్పుకు కృషి చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్, దిశడిఎస్పి ఆర్.రామచంద్రరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. అనిత, డిసిహెచ్ఎస్ డా. ఎస్.స్వప్న, డా. కె.రత్నకుమార్, డిఐఓ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. పి.సరిత, జిజిహెచ్ రేడియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె.ఎస్.సునీత, గైనోకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. డి.ఉషశ్రీ, ఐవిఎఫ్ సెంటర్ వైద్యులు డా. ఎస్.నందీశ్వరి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కె.వెంకటేశ్వరరావు (చేంజెస్), పి.చక్రవర్తి (నీడ్), ఎస్.అప్పలనాయుడు (ఉమా మనోవికాస కేంద్రం) తదితరులు పాల్గొన్నారు.

ర్యాంప్ సర్వేను వేగవంతం చేయాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈ) మెరుగు పరచడం, అభివృద్ధిని వేగవంతం చేసే నిమిత్తం ప్రభుత్వం చేపట్టిన ర్యాంప్ సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి మూడవ దశ రీసర్వే, ఇనామ్, అసైన్డ్ భూములు, హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఎన్ఆర్ఈజీఎస్, కరువు మండలాల్లో పని దినాలు, తాగు, సాగు నీరు, పరిశ్రమల శాఖలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ లకు భూ కేటాయింపు, వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో అమలవుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ వంటి ఇతర ప్రభుత్వ ప్రాధాన్య అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో సీఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టర్ సీ.వీ. ప్రవీణ్ ఆదిత్య, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలను మెరుగు పరచడం, అభివృద్ధిని వేగవంతం చేసే నిమిత్తం ప్రభుత్వ ర్యాంప్ సర్వే ప్రక్రియ జిల్లాలో మార్చి 01 నుంచి ప్రారంభమైందన్నారు. ఈ ఎంఎస్ఎంఈ సర్వే ద్వారా తయారీ, సేవ, వాణిజ్య రంగాల్లోని వివిధ సంస్థలను డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకువచ్చి ఏపీఎంఎస్ ఎంఈ వన్ పోర్టల్ కు అనుసంధానం చేయడం జరుగుతుందని ఆమె వివరించారు. అధికారులు ఈ సర్వేపై ప్రత్యేక దృష్టి పెట్టి మార్చి 20 నాటికి పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలో జరుగుతున్న హౌస్ సైట్స్ రిజిస్ట్రేషన్స్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ నెల 03న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్య శాఖలో అమలు చేస్తున్న ఇతర కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో సాగు, తాగు నీరులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఇందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులకు సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎంహెచ్ఓ డా. జే.నరసింహ నాయక్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. పి.రాధాకృష్ణ, ఏడి సర్వే బి.లక్ష్మినారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఎం.శ్రీనివాసు, ఏపీఐఐసీ జేడ్ఎం ఎ.రామణా రెడ్డి, పరిశ్రమలు శాఖ ఏడీ కె.కృష్ణార్జునరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మమ అని ముగించిన మండల సర్వసభ్య సమావేశం

- రౌతులపూడి సర్వసభ్య సమావేశం వచ్చామా.. వెళ్ళామంటూ.. సాగిన వైనం

రౌతులపూడి, మేజర్ న్యూస్ : రౌతులపూడి మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మమ అని ముగించారు. మండల పరిషత్ అధికారి ఎం.ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో ఎంపీపీ గంటిమల్ల రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి కొందరు అధికారులు ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు. మండల పరిషత్ అభివృద్ధి కొరకు, గ్రామాల్లో సమస్యలను అవగాహనపరిచి సమస్యలను పరిష్కరించుకోవలసిన సమావేశం వచ్చామా వెళ్ళామంటూ ముగించారు. ఈ సమావేశం సమయపాలన లేకుండా ప్రారంభించడం జరిగింది. దీంతో సమయము లేకపోవడంతో కొందరు అధికారుల తమ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అభివృద్ధి పథకాల సమాచారాన్ని ప్రజాప్రతినిధులకు వివరించలేకపోయారు. నాలుగు శాఖల అధికారులు మాత్రమే ప్రభుత్వం అభివృద్ధి పథకాలను వివరించారు. కొందరు అధికారులు అయితే పూర్తి రికార్డుతో హాజరు కాలేక పోయారనే కొందరు ప్రజా ప్రతినిధులు ఆరోపించారు. ఉపాధి హామీ,ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయతీరాజ్ వంటి శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయారు.

పని చేసిన వర్కులకు బిల్లులు అవ్వక అప్పులు పాలవుతున్నామని పలువురు వాపోయారు. మూడు మాసాలకు ఒకసారి జరిగే ప్రజా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం సమయపాలన లేకుండా నిర్వహించడంతో సమస్యలను చెప్పుకునే అవకాశం లేదని కొందరు ప్రజాప్రతినిధులు వాపోయారు. దీంతో గ్రామాల్లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందిని అంటున్నారు. సమావేశాలు సమయంలో కనిపిస్తున్న కొందరు అధికారులు గ్రామాల్లో కాన రారని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండల స్థాయి అధికారులు దృష్టికి తీసుకు వచ్చే ఏకైక మార్గం సర్వసభ్య సమావేశం అన్నారు. గ్రామాల్లో సమస్యలను పరిష్కరించు కోవలసిన వేదిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశమని అన్నారు. మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్లక్ష్యం వహించకుండా అధికారులు నిర్వహించాల్సి ఉందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు బాధ్యంగా నిర్వహిస్తే మండలం అభివృద్ధి పథంలో ముందు సాగుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

వైసిపి పార్టీ నుండి 55 కుటుంబాలు సిపిఎం పార్టీలో చేరిక

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలం ఏడుగురులపల్లి పంచాయతీ పరిధిలో పావురలంక గ్రామస్తులు మాట్లాడుతూ ఈ ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం గ్రామాల్లో పూర్తిగా అభివృద్ధి కార్యక్రమాలను మర్చిపోయిందని, సమస్యలు పరిష్కారం అవ్వాలంటే కచ్చితంగా పోరాడే పార్టీతో ఉండాలని మా గ్రామస్తులందరూ కూడా నిర్ణయం తీసుకొని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు పల్లపు వెంకట్, మండల కార్యదర్శి సీసం సురేష్ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ కండవలు కప్పి ఆహ్వానించారని అన్నారు.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి గ్రామంలో అసలు అభివృద్ధి కార్యక్రమాలు చేసే దాఖనాలు అయితే లేవని, అనేక గ్రామాలలో ఇప్పుడున్న వేసవికాలంలో మంచినీటి సమస్య చాలా గ్రామాలకి ఉన్నాయి అని, అలాగే వీధిలైట్లు, రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలు గ్రామలో పేరుకుపోయి ఉన్నాయి అన్నారు. పరిష్కరించే దాంట్లో వైసిపి ప్రభుత్వం చాలా దారుణంగా ఉందని, అలానే పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఇచ్చే దాంట్లో ఈరోజు మోసం చేసిన ఘనత కూడా ఈ వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నిన్నగాక మొన్న తీసిన డీఎస్సీ నోటిఫికేషన్ కూడా ఆదివాసి గ్రామాలకు ఆదివాసి నిరుద్యోగులకు చాలా నిరాశ పరిచిందని అని మరొక్కసారి గుర్తు చేశారు. జీవో నెంబర్ 03ని పటిష్టంగా అమలు చేయాలని, గిరిజన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లం సుబ్బమ్మ, మండల కమిటీ సభ్యులు. పొడియం లక్ష్మణ్, మొట్టం రాజయ్య, కారం సుబ్బారావు, బి.దిలీప్, సవలం కనయ్య, పావురులంక గ్రామస్తులు బడిశా కొసయ్య (గ్రామ పటేల్) నూపా జోగయ్య (గ్రామ పూజారి), నూపా సాయి, సోడి దేశయ్య, బి.గంగమ్మ, కొసయ్య, అందయ్య, చిన్నాసిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మితి కేంద్రాలను తనిఖీ చేసిన హౌసింగ్ పిడి

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా పెద్దాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో పాండవుల మెట్ట వద్ద ఉన్న హౌసింగ్ "నిర్మితి కేంద్ర"లను శనివారం కాకినాడ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి. సత్యనారాయణ క్షేత్రస్థాయిలో తనిఖి చేసి సూచనలు జారీ చేశారు. అనంతరం పెద్దాపురం మరియు సామర్లకోట మండలముల/మునిసిపల్ హౌసింగ్ లబ్దిదారులకు విదుదల చేయు సిమెంట్, స్టీల్ మరియు ఇతర సామాగ్రిని నిల్వ చేసే గోదాములను తనిఖీ చేశారు. నిర్మితి కేంద్ర పెద్దాపురంలో తయారులో ఉన్న ఫాల్-జి ఇటుకలను, మరియు క్యూరింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. మరియు ఇటుక నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇటుకల తయారి పెంచవలసినదిగా ఆదేశించారు. నాణ్యత ప్రమాణములు పాటించుట వలన ప్రవేట్ నిర్మాణములకు సరఫరా చేసున్నారని, నిర్మితి కేంద్రలో తాయారు కాబడిన ఇటుకలు ప్రవేట్ నిర్మాణములతోపాటు హౌసింగ్ లబ్దిదారులకు సరఫరా చేస్తున్నామని తెలియచేశారు. సిమెంట్ స్టీల్ గోదాముల నుండి, సకాలములో గృహ నిర్మాణ లబ్దిదారులకు ఎప్పటికప్పుడు ఆలస్యం లేకుండా గృహ నిర్మాణ సామగ్రిని విడుదల చేయవలసినదిగా ఆదేశించారు. మొదట వచ్చిన స్టాక్ ను మొదటగా పంపిణీ చేస్తూ మెటీరియల్ ను, లబ్దిదారులకు అవసరం మేరకు విడుదల చేయవలసినదిగా కోరారు. వచ్చిన గృహనిర్మాణ సామాగ్రి అంతయు క్షేత స్తాయి గృహ నిర్మాణ దశలను అనుసరించి స్టాక్ రిలీజ్ ఆర్డర్స్ మేరకు గోదాముల్లో నిల్వలు లేకుండా విదుదల చేయవలసినదిగా కోరారు. ఈ తనిఖి కార్యక్రమములో గృహ నిర్మాణ సంస్థ ఎగ్జికుటివ్ ఇంజినీర్ పెద్దాపురం కే.గుప్తా, డిప్యూటీ ఎగ్జికూటివ్ ఇంజినీర్ పెద్దాపురం శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ఇంజినీర్ మరియు వర్క్స్ ఇన్‌స్పెక్టర్స్ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు

– కార్పొరేషన్ కమిషనర్ జె.వెంకటరావు

కాకినాడ, మేజర్ న్యూస్ : కార్పొరేషన్ పరిధిలో జరిగే అభివృద్ధిపనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో చేపట్టేలా పర్యవేక్షించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఆయన కాకినాడ నగరంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న రహదారులు, డ్రైనేజీలు, సంజయ్‌నగర్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆయా అభివృద్ధి పనుల నాణ్యతను పర్యవేక్షించారు. చేపట్టిన పనుల నాణ్యత విషయంలో మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ కోరారు. ఆయన వెంట ఈఈ మాధవి, డిఈ సుబ్బారావు, ఏఈ వై.నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది ఉన్నారు.

పోలియో ఆదివారం వినియోగించుకోండి - డాక్టర్ ప్రత్యూష్

ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక. పిహెచ్‌సి పరిధిలో పోలియో ఆదివారం ఏర్పాట్లలో భాగంగా వైద్యాధికారి నేత్రుత్వంలో నెల్లిపాక గ్రామంలో నెల్లిపాక పీహెచ్ సిబ్బంది పోలియో ఆదివారం అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ప్రత్యూష్ మాట్లాడుతూ పోలియో నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా ఈ మార్చి 3 న ఆదివారం నాడు పోలియో ఆదివారం నిర్వహించడం జరుగుతోందని, దగ్గరలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోలియో చుక్కల వేస్తారని, పిల్లలకు పోలియో వ్యాధి సోకకుండా నివారించేందుకు 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.ఎన్. అరుంధతి, సూపర్ వైజర్ సీతమ్మ, పి.హెచ్.సి. సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా కపిల మల్లేశ్వర స్వామి వారి మహా కుంభాభిషేకం

– బ్రహ్మశ్రీ చాగంటి ప్రవచనాలతో పులకరించిన మల్లేశ్వరం

పెరవలి, మేజర్‌న్యూస్ : మల్లేశ్వరం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ కపిల మల్లేశ్వర స్వామి వారికి 1100 సంవత్సరాల తర్వాత జరుగుతున్న మహాకుంభాభిషేకం గా పెద్దలుచే చెప్పబడుతున్న మార్చి ఒకటో తేదీ నుండి మూడో తేదీ వరకు జరుగుతున్న మహా కుంభాభిషేక రెండవ రోజు కార్యక్రమాలు మార్చి రెండో తేదీ శనివారం ఈ మహోత్సవాల నిర్వహిస్తున్న పండితులు పూజ్యం విశ్వనాథ శర్మ వెలవలపల్లి సోమేశ్వర శర్మ పర్యవేక్షణలో వేదపండితులు పాల్గొని ఉత్సవాలను కొనసాగించారు. ఉదయం యాగశాల ప్రదక్షిణ భూత బలి విగ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం పంచగవ్యం కంకణ పూజ దీక్ష దారుణ త్రిశూల పూజ తదితర పూజలు జరిగాయి. అనంతరం స్వామి వారికి విశేష పూజలు ప్రత్యేక అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన పదుల సంఖ్యలో దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో మూడు రోజులు పాల్గొనటానికి ముందుకు వచ్చారని ఈ మహత్తర కార్యక్రమాలను తిలకించడానికి స్థానికులే కాకుండా పరిసర గ్రామాల నుండి కపిల మల్లేశ్వర స్వామి ఆలయానికి భక్తులు తరలి వచ్చారని ఆలయ ఈవో మామిడి శెట్టి వీర వెంకట శ్రీనివాసరావు తెలియజేశారు కాకినాడ వాస్తవ్యులు బి శంకర శేషగిరిరావు ప్రమీల రాణి దంపతులు శ్రీ కపిల మల్లేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులకు వెండి కిరీటములు సమర్పించారుఅనిఆలయ ఈవో తెలియజేశారుమహా

కుంభాబిషేకం సంధర్భంగా మార్చి రెండో తేదీ శనివారం సాయంత్రం శ్రీ కపిల మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద మహా కుంభాభిషేక కార్యక్రమంలో పాల్గొన్న బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు అక్కడికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి భక్తి ప్రవచనములు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రవచనాలను భక్తిశ్రద్ధలతో ఆలకించారు ఈ సందర్భంగా భక్తులు ఆలయ చరిత్రను తెలుసుకున్నారు పూర్వం రెడ్డిరాజుల పాలన లో ఒక కపిల గోవు రోజు అడవికి మేతకు వెళ్లి వచ్చి పాలు ఇవ్వడం లేదని గమనించిన రైతు ఒక రోజు ఆ ఆవును వెబడించాడు ఆ ఆవు రోజు వచ్చి పుట్టలో ఉన్న స్వయంభూ మల్లేశ్వర స్వామి వారికి పాలు ఇవ్వడం జరిగింది అది చూసిన రైతు ఆ ప్రదేశంలో గుణపంతో తవ్వగా అక్కడ శివలింగం లభ్యం అయ్యింది దాంతో ఆ శివలింగాన్ని పూర్వులు మల్లేశ్వరంలో ప్రతిష్టించారని స్వామివారిని శ్రీ కపిల మల్లేశ్వర స్వామి గా కొలుస్తారు.ఇప్పటికి ఆ స్వామి వారి తలపై గుణపం ఆనవాళ్లు ఉంటాయి అలాగే గుడిలో మరొక ప్రత్యేకత ఉంది 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోదావరి నీటి మట్టం పెరిగితే గుడిలోపలికి శివలింగం మునిగేలా నీళ్లు వస్తాయి. చాలా మహిమ గల స్వామి కోరిన కోరికలు తీర్చే స్వామి గా పేరొందిన శ్రీ కపిల మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద 1100 సంవత్సరాల తరువాత జరుతున్న ఈ మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొనటానికి భారీ ఎత్తున భక్తులు తరలివస్తున్నారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు గ్రామ సర్పంచ్ బొలిశెట్టి రత్నమాల పట్టాభిరామారావు ఆలయ చైర్మన్ ఉగ్గిరాల సత్య హరినాథ్ ఉత్సవ కమిటీ వారు ఆలయ సిబ్బంది జగన్ ఉత్సవాల నిమిత్తం వివిధ దేవాలయాల నుండి వచ్చిన ఆలయ సిబ్బంది భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చక్కటి ఏర్పాటు చేశారు. గోదావరి తీరంలో మహాకుంబాభిషేకంతో ఈప్రాంతంఈప్రాంగణం వేదమం త్రోచ్చారణలతో మారుమ్రోగుతుంది. మహా కుంభాభిషేకం పూజలతో మల్లేశ్వరం శ్రీ కపిల మల్లేశ్వరుడు పులకరిస్తున్నాడు అనడంలో సందేహం లేదు.

భక్తులతో పోటెత్తిన వెంకన్న ఆలయం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం భక్తులతో పోటెత్తింది. శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ నిండాయి. ఆలయ ప్రాంగణమంతా భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. బయట నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. శనివారం స్వామివారి ఆదాయం రూ.37 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, ఎస్సై శ్రీనివాసు సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వినికిడి సమస్య గల బాలుడికి రూ.12 వేలు సాయం

రావులపాలెం, మేజర్ న్యూస్ : రావులపాలెం గ్రామానికి చెందిన తెలగరెడ్డి ఆదిత్య నాగ గౌతమ్ వినికిడి సమస్యతో వున్నాడు. చెవిటి మిషన్ కొరకు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండటం వల్ల శనివారం అక్షయ సేవా సంస్థను సహాయం కోరారు. సంస్థ నుండి రూ.10 వేలుతోపాటు సంస్థ సభ్యులు పి. పురుషోత్తం రూ.500, కోట సూర్యకుమారి రూ.500, కిరణ్ కుమార్ రూ.1000తోపాటు మొత్తం రూ.12 వేలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతులు మీదుగా ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా తక్కువ కాలంలోనే అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబంను పోషించుకునే పరిస్థితి లేనివారికి ఇటువంటి సహాయ సహకారాలు అందించడంలో ముందు నిలుస్తున్న అక్షయ సేవా సంస్థ ను పలువురు అభినందిస్తున్నారు.

సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాప్ బుకింగ్ జాబితా ప్రదర్శన

– రైతుల వివరాల మార్పులు, చేర్పులకు అవకాశం

– జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్

కాకినాడ, మేజర్ న్యూస్ : 2023-24 సంవత్సరం రబీ సీజన్ కు సంబంధించిన పంటల నమోదు కార్యక్రమం (ఈ-క్రాప్ బుకింగ్) ఫిబ్రవరి నెల 29తో ముగిసిందని మార్చి 01 నుంచి ఈ-క్రాప్ బుకింగ్ సామజిక తనిఖీ నిమిత్తం జాబితాలను జిల్లాలో అన్ని రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శిస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో రైతులందరూ ఈ జాబితాలో తమ వివరాలు పరిశీలించుకొని మార్పులు, చేర్పులు ఏవైనా ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులు దృష్టికి తీసుకు వెళ్ళాలని ఆయన తెలిపారు.

గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల వివరాలు సరిచేస్తారన్నారు. అలాగే ప్రతి గ్రామంలో మార్చ్ 01 నుంచి 03 వరకు గ్రామసభలు నిర్వహించి, 4, 5 తేదీలలో వివరాలు సరిచేసిన తర్వాత ఈ-క్రాప్ బుకింగ్ తుది జాబితా ప్రదర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలలోని రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని ఆయన ఈ ప్రకటన ద్వారా కోరారు.

ఈఎండిపి ఎక్స్‌పోలో జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో జరిగిన ఇఎండీపీ (వ్యవస్థాపక మనస్తత్వ అభి వృద్ధి కార్యక్రమం) జిల్లా స్థాయి పోటీలలో జి.అగ్రహారం జడ్పీ హై స్కూల్ విద్యార్థులు తయారుచేసిన "రీసైక్లింగ్ ఆఫ్ యూస్డ్ టెండర్ కోకోనట్" అనే ప్రాజెక్టు ఈఎండిపి ఎక్స్‌పోలో జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి పొందిందని పాఠశాల హెచ్ఎం కే.శ్రీనివాసు తెలిపారు.

ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కే.శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులలో పారిశ్రామిక మనస్తత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి ప్రాజెక్టులు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే భవిష్యత్తులో విద్యార్థులను గొప్ప పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ఎస్‌సిఇఆర్‌టీ ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ ప్రాజెక్టు తయారు చేసిన విద్యార్థులు చొల్లంగి హేమ విజయలక్ష్మి, దొంగ బాలఅపర్ణ మరియు గైడ్ టీచర్ ఎం.ఎస్.ఎస్. కుమారిలను గ్రామ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ విత్తనాల భవాని శేఖర్, ఉప సర్పంచ్ బంధన రాంబాబు, గ్రామ పెద్దలు ఎం.ఎం. శెట్టి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఎం. సూర్యనారాయణ, మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ర్యాంప్ సర్వే పోస్టర్ ఆవిష్కరణ

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేపట్టిన ర్యాంప్ (రైజింగ్ అండ్ ఎక్సిలేటరింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్) సర్వేకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా.. పరిశ్రమల శాఖ అధికారులుతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) మెరుగు పరచడం, అభివృద్ధిని వేగవంతం చేసేందుకు నిర్వహిస్తున్న ర్యాంప్ సర్వేపై ఎంఎస్ఎంఈ పారిశ్రామికవేత్తలందరికి విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమలు శాఖ ఏడీ కె.కృష్ణార్జునరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పి.గన్నవరం నియోజకవర్గం అభ్యర్థిగా స్థానికులకు కేటాయించాలి

అంబాజీపేట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా స్థానికులకు కేటాయించాలని టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ ఆమోదాన్ని తెలిపారు. స్థానిక వెంకట్రాజు ఆయిల్ మిల్లు ఆవరణలో టిడిపి, జనసేన పార్టీల మండల సమావేశం జరిగింది. ఉమ్మడి అభ్యర్థి కేటాయింపు పై నాయకులు, కార్యకర్తలు చర్చించారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా మహాసేన రాజేష్ ప్రకటించడంతో కష్టపడి పనిచేసేవారికి కేటాయించకుండా స్థానికేతురులైన వారికి కేటాయించడంతో నాయకులు, కార్యకర్తలు అభ్యర్థిని మార్పు చేయాలని డిమాండ్ వేసారు. నియోజకవర్గంలో ప్రజలకు తెలియని వ్యక్తి, గ్రామాల్లో ఏ ఒక్కరోజు పార్టీ అభ్యర్థికి కృషి చేయనివారికి కేటాయించడంపై మండిపడ్డారు. ఓటర్లలో తీవ్రమైన వ్యతిరేకత ఏర్పిడిందన్నారు. అధిష్టానం సమన్వయ కమిటితోను, ముఖ్య నాయకులతో చర్చించి నియోజకవర్గంలో అందరికి ఆమోదమైన అభ్యర్థిని కేటాయించాలని తీర్మానం చేసి పంపడం జరుగుతుందని ముఖ్య నాయకులు తెలిపారు. దీంతో నియోజకవర్గంలో టిడిపి, జనసేన ఉమ్మడి పార్టీలు మండల సమావేశలు ఏర్పాటు చేసి ఉమ్మడి పార్టీల నాయకులయ, కార్యకర్తలు అభిప్రాయాలను తీసుకొని స్థానికులకు అభ్యర్థిత్వం కేటాయించాలని, అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసారు. దాసరి వీరవెంకటసత్యనారాయణ, గణపతి వీరరాఘవులు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల బలరామూర్తి, గూడాల ఫణి, నాగాబత్తుల సుబ్బారావు, అరిగెల సూరిబాబు, సర్పంచ్ జల్లి బాలరాజు, నాగాబత్తుల శాంతకుమారి, బొండాడ నాగమణి, దొమ్మేటి సాయికృష్ణ సుంకర నాయుడు, నందెపు చినవెంకటేశ్వరరావు, రవణం రాము, మైపాల తాతాజి, ఎమ్‌పిటిసి వాకపల్లి దొరబాబు, పబ్బనీడి, బొంతు పెదబాబు, మేడిది శ్రీను, దొమ్మేటి శ్యామ్, కొర్లపాటి వెంకటేశ్వరరావు, పితాని వెంకటేశ్వరరావు, గోడా సత్యనారాయణ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనను అంతముందించేందుకు ప్రజలు సిద్ధం

– విస్తృతస్థాయి సమావేశంలో వనమాడి

కాకినాడ, మేజర్ న్యూస్ : వైసీపీ ప్రభుత్వ అవినీతి, అరాచకం, దోపిడీ, డ్రగ్స్, రౌడీ, గూండా, కబ్జా పాలనను అంతమొందించేందుకు కాకినాడ నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న శంఖారావం సూపర్ సిక్స్, భవిష్యత్తు గ్యారెంటీ, తదితర అంశాలపై కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు శనివారం కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు సిద్ధంగా ఉన్నారని, వైసిపి ప్రభుత్వ అరాచక విధ్వంసక పాలన వల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయిందని, వైసిపి అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని కాకినాడ నగరాన్ని కాపాడవలసిన బాధ్యత నేడు ప్రతి ఒక్కరిపై ఉందని, జగన్ రెడ్డి అసమర్థత పాలన వల్ల రాష్ట్ర అప్పులు విపరీతంగా పెరగడంతో ఆ భారం ప్రజలపై పడి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు, ఇంటి పన్నులు, విద్యుత్ చార్జీలు, బస్ చార్జీలు, 5 రెట్లు పెంచి, చెత్త పన్నులు లాంటి కొత్త పన్నులు వేసి ప్రజల రక్తాన్ని వైసీపీ నాయకులు జలగల్లా పీల్చిస్తున్నారని, ప్రశాంత వాతావరణము గల కాకినాడ నగరాన్ని నేడు గుండాల, రౌడీల, డ్రగ్స్, నగరంగా మార్చి కాకినాడ నగర ప్రతిష్ట ద్వారంపూడి దిగజార్చదని, ద్వారంపూడి అక్రమ సంపాదన కోసం కాకినాడ నగరాన్ని డ్రగ్స్ గంజాయి నగరంగా నగరంగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని, భూములు కనిపిస్తే చాలు వైసిపి నాయకులు చేతిలో కబ్జాలకు గురవుతున్నాయని, ప్రభుత్వ భూములుపై కూడా టి.డి.ఆర్. బాండ్ల రూపంలో 500 కోట్ల రూపాయలు దోచుకున్నాడని, అధికారం కోసం స్వార్థ రాజకీయాల కోసం కులాలు, మతాలు, వర్గాలు, జాతుల మధ్య చిచ్చులు పెట్టి ఘర్షణ వాతావరణాన్ని సృష్టించి లబ్ధి పొందడానికి కుట్ర రాజకీయాలు చేస్తున్నాడని, మోసపూరిత మాయ మాటలతో ప్రజల్ని మరొక్కసారి మోసగించడానికి ద్వారంపూడి ప్రయత్నిస్తున్నాడని, కాకినాడ నగరంలో ద్వారంపూడి అవలంబిస్తున్న విధ్వంసకర పాలనను తరిమికొట్టి తెలుగుదేశం జనసేన ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి కార్యకర్త సైనికులా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, నృసింహదేవర విశ్వనాధం, ఎస్.కె. రహీమ్, గదుల సాయిబాబా, బచ్చు శేఖర్, ఎం.డి. ఆన్సర్, ఎం.ఎ.తాజద్దీన్, దండిప్రోలు నాగబాబు, సీకోటి అప్పలకొండ, చింతా పేర్రాజు, కె.వి.ఎస్. మూర్తి, ఒమ్మి బాలాజీ, మల్లిపూడి నాగ సూర్య దీపిక, తుమ్మల సునీత, రిక్కా లక్ష్మి, దేవు జయలక్ష్మి, జిలాని, గుత్తుల రమణ, పిర్ల ప్రసన్న, బంగారు సత్యనారాయణ, అంబటి చిన్నా, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

10వ డివిజన్‌లో జనసేన 'యుద్ధానికి మేము సిద్ధమే' కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో స్థానిక 10వ డివిజన్ దుమ్మలపేట ఆబ్రహమ్ చర్చి ప్రాంతంలో మోస ఏసుబు ఆధ్వర్యంలో శనివారం మత్స్యకారుల జీవితాలను అభివృద్ధి చేయడానికి యుద్ధానికి మేము సిద్ధమే అనే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో యువత బతుకు చిన్నాభినం అయిపోయాయని, ఏప్రాంతంలో చూసినా యువతకి పని కల్పించలేని పరిస్థితి కనపడుతోందన్నారు. ఈ అయిదు సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ద్వారంపూడి నాయకత్వంలో కాకినాడ సిటిలో పనిలేని యువతని తయారుచేయడం తప్ప వాళ్ళు చేసింది ఏమీలేదన్నారు. నేడు పదిరోజుల ముందర అధికారం చివర దిగిపోయే వేళ చాలా గొప్పగా కొన్ని కంపెనీలతో పోరాడి కాంపెన్సేషన్ తెప్పిస్తామని చెప్పి రాజకీయం చేయడం తప్ప ఈ అయిదు సంవత్సరాలలో వాళ్ళు ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. కాకినాడలో వాళ్ళు చేసిన దురాగతాల ఫలితం ఒక తరాన్ని మొత్తం నిర్వీర్యం చేసాయన్నారు. ఉద్యోగం లేఉ, పడవ మీద వేటకు వెళ్ళుదామంటే వేటలేదు చమురు కంపెనీ వాళ్ళు వలలు కోసేస్తారు, సదుపాయాలని నిర్వీర్యం చేసేసారు. వీరందరు ఒకటే చూస్తున్నారనీ ఈ జగన్మోహన్ రెడ్డిని దింపడానికి సిద్ధమంటూ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలోనే ఉపాధి జరుగుతాదని, ఈరాష్ట్రంలో సంక్షేమం తెలుగుదేశం ఆలూచిస్తే యువత యొక్క ఉపాధి మరియు వాళ్ళయొక్క భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. 25 సంవత్సరాల భవిష్యత్తు గురించి ఆలోచించే పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మేము అధికారంలోకి రాబోతున్నామనీ అపుడు ఈ ప్రాంతాన్ని అద్భుతంగా మార్చుతామన్నారు. ఆనాడు ఇచ్చిన పట్టా స్థలంలో నేటి అధికార పార్టీ నాయకులు దౌర్జన్యం చేసి ఆక్రమించడం, దొంగపట్టాలతో చలామణీ అవ్వడం లాంటివన్నిటినీ ఉమ్మడి ప్రభుత్వం నిర్మూలించి ఇళ్ళు కట్టించి స్థానికులకి అందచేస్తామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, కొండ్రు దుర్గాప్రసాద్, మోసా ఆనంద్, దేవదాస్, పేతూరు, మెరుగు మోహన్, కోటేశ్వరరావు, కుమార్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోడూరుపాడు గ్రామ సచివాలయం వద్ద ఈ-పంట సామాజిక తనిఖీ

– హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు

అల్లవరం,మేజర్‌న్యూస్ : కోడూరుపాడు గ్రామ సచివాలయం వద్ద శనివారం జరిగిన ఈ-పంట సామాజిక తనిఖీ గ్రామ సభ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అల్లవరం మండలంలో ఈ దాల్వా పంట కాలంలో 4,305 ఎకరాలలో వరి ఈ-పంట నమోదు చేయడం జరిగింది అన్నారు. మొత్తం 2422 మంది రైతులు పంట సాగు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ-పంట జాబితాను సామాజిక తనిఖీ కోసం ఈనెల 7 తారీఖు దాకా ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ-పంట జాబితాలో తప్పులు ఏమైనా ఉంటే అర్జీలు రైతు భరోసా కేంద్రం వద్ద వ్యవసాయ సిబ్బందికి ఈనెల 5 తారీఖులోపు ఇవ్వాలని రైతులకు సూచించారు. మండల అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో ఉన్న అన్ని పథకాలు ఈ-పంట నమోదు ద్వారానే అవుతాయి కాబట్టి రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ 18 రైతు భరోసా కేంద్రాల్లో ఈ పంట జాబితా ప్రదర్శించి గ్రామ సభలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, విఆర్‌వో నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి చిక్కం శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ ఆకుల శ్రీనివాస్, రైతులు నక్క రామారావు, కొక్కెరీమెట్టి మహాలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారి జి.శివమోహన్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు బి.యుగా శ్రావణి మొదలైనవారు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

– సుమారు 350 కి పైగా ఓపి., 105 మందికి ఉచిత ఆపరేషన్లు.

– సురక్ష హాస్పిటల్ అధినేత జ్యోతుల శ్రీనివాసుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొత్తపల్లి గ్రామం సురక్ష ప్యాలస్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కిరణ్ కంటి ఆసుపత్రి వారి అధ్యక్షతన ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం శనివారం ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సుమారుగా 350 మందికి పైగా ఓపి నమోదవుగా. అందులో 105 మందికి ఆపరేషన్ పడడంతో వాళ్లకు ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని సురక్ష హాస్పిటల్ అధినేత జ్యోతుల శ్రీనివాస్ తెలిపారు. కొత్తపల్లి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంప్ పెట్టించిన జ్యోతుల శ్రీనివాస్‌కు అక్కడికి వచ్చిన గ్రామస్తులు, చుట్టుపక్కల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కంటి ఆసుపత్రి నుంచి ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు, మరో 10 మంది అసిస్టెంట్లు పాల్గొన్నారు. నాగేశ్వరరావు, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గవరభవాని నాగేశ్వరరావు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, సురక్ష హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాయి బట్టీపై దాడులు

– 500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

– 10 లీటర్లు సారాయితో వ్యక్తి అరెస్ట్

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : బోయిపాడు గ్రామ శివారు సారాయి బట్టీ పై దాడులు నిర్వహించి 500లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 10లీటర్ల సారాయి సీజ్ చేసి సంబంధిత వ్యక్తిని అరెస్ట్ చేసి నట్లు ఎస్ ఐ వెంకయ్య తెలిపారు. శనివారం స్థానిక సీఐ సన్యాసినాయుడు కు రాబడిన సమాచారం మేరకు

కారు ఢీకొని విద్యార్థులకు గాయాలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : పాఠశాలకు వెళ్తుండగా వెనుక నుండి కారు ఢీకొన్న సంఘటనలో గాయాల పాలైన సంఘటన కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో శనివారం ఉదయం చోటు చేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్దూరు లంక గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని ఎస్.సీతామహాలక్ష్మి తో పాటు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఏ. మనోజ్ కుమార్, ఏ.వెంకట దుర్గ, ఆర్ విషిత్, కే.అఖిల్ సైకిల్ పై మద్దూర్ లోని జడ్పీహెచ్ పాఠశాలకు వెళ్తున్నారు.బ్యారేజీ మీదకు వచ్చేసరికి వీరు ప్రయాణిస్తున్న సైకిళ్లను వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొంది. దీంతో నలుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించగా వెంకట దుర్గ అనే విద్యార్థినికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్య నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై రోడ్ల పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

మండలంలో హిందూ ధర్మ ప్రచార రథం

రాజవొమ్మంగి,మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి తదితరగ్రామాలలో హిందూ ధర్మప్రచారం రథం శనివారం పర్యటించింది. సనాతన హిందూ ధర్మ రథం ఏలేశ్వరానికి చెందిన సాధారణ గృహస్తుగా ఉన్న పండూరి నర్సింహామూర్తి సిద్ధాంతి సంకల్పానుసారం వారి సొంత ఖర్చులతో శ్రీ అన్నవరం సత్యనారాయణ స్వామివారి ,అమ్మవారి విగ్రహాలను,బ్రహ్మంగారి చిత్రపటాన్నీ ఒక రథంలో ఉంచి ఊరేగింపుగా ఏజన్సీ కి సంభందించిన 4 మండలాలు లోనూ, ఏలేశ్వరం మండలంలోనూ తిరుగుతూ హిందూ ధర్మ ప్రచారం చేస్తున్నారు.వీరితో పాటు పరుటూరి సూర్యప్రకాశమ్మ, శంకాబత్తుల రాము,రథ సారథిగా ఏబి కొలనీకి చెందిన ఎర్రంశెట్టి దుర్గాప్రసాద్ వున్నట్లు విశ్వాహిందూ పరిషత్ మండల్ సేవక్ బి వి ఎస్ ఎన్ గుప్తా తెలిపారు.

పిఠాపురం వలస అభ్యర్థులపై వార్

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : మా ఇష్టం..ఎక్కడ నుంచైనా ఇన్చార్జులను తీసుకొస్తాం..మీరంతా వారి కింద పనిచేయాల్సిందే అన్నట్లుగా వైకాపా, జనసేన, టిడిపి ల అధిష్టానాలు వ్యవహరిస్తున్న తీరును ఆ పార్టీలోని ద్వితీయశ్రేణి నేతలు, పార్టీ కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. స్థానికేతులను తెచ్చి పిఠాపురం నియోజకవర్గంలో ఇన్చార్జీలుగా నియమించడంపై జనసేన పార్టీ నేతలు ఎదురుతిరుగుతున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో రాజకీయ ప్రధాన పార్టీలు పిఠాపురం అసెంబ్లీ సీట్లు స్థానికేతలకే కేటాయించాలని వైసిపి, టిడిపి, కాంగ్రెస్, జనసేన పార్టీల కార్యకర్తల నుండి డిమాండ్ వినిపిస్తోంది. పిఠాపురంలో వలసనేతల ప్రాతినిధ్యంతో నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడుతుందని, ఇప్పటికే నియోజకవర్గంలో అంతంతమాత్రంగా మౌలిక వసతులు, సురక్షిత మంచినీరు, పాఠశాలలు, రోడ్లు నిర్మాణాలు, రైతు సమస్యల పరిష్కారానికి నోచుకోని పిఠాపురంగా మిగిలిపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం గెలుపు గుర్రాల ఎంపికలో పిఠాపురానికి వలసనేతల బదలాయింపులు నిలుపుదల చేయాలని ప్రజలు నుంచి గట్టిగా వినిపిస్తున్న మాట. రాష్ట్రంలో ఎక్కడైనా వలస నేతలు ప్రాతినిత్యం వహించిన నియోజకవర్గంలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని, ఏ పార్టీలోనైనా నియోజకవర్గం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలంటే స్థానికేతలకే ప్రధాన రాజకీయ పార్టీలు టికెట్లు కేటాయించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాప్రతినిధి అంటే ప్రజలను కంటికి రెప్పలా కాపాడాలి, ప్రజల సమస్యలు తన సమస్యలుగా భావించాలి.అదివలస నేతలకు సాధ్యపడుతుందా అంటూ ప్రశ్నిస్తున్నారు.

అదే స్థానికేతలయితే ప్రజలు పిలిస్తే పలుకుతారు, ప్రజల కష్టాలను అడిగితెలుసుకు ంటారంటూ వివరిస్తున్నారు. ఎక్కడినుండో వలసనేతలను ప్రజల గుండెలపై కుంపటిగా పెడితే ప్రజలు సహించేది లేదని ప్రధాన రాజకీయ పార్టీలను టిడిపి, జనసేన, వైసిపి, కాంగ్రెస్ అధిష్టాన వర్గాలను ప్రజలు హెచ్చరిస్తున్నారు. కపట ప్రేమ మాకు వద్దని ఇక్కడి ప్రజలు రాజకీయ పార్టీలకు హితవు పలుకుతున్నారు. వైసీపీ అభ్యర్థిగా వంగా గీతను ఇప్పటికే ప్రకటించారని, టిడిపి అభ్యర్థిగా వర్మకు టికెట్టు కేటాయించండి అంటూ డిమాండ్ చేస్తున్నారు. వలసనేతలు వద్దు స్థానికేతలు ముద్దు అన్న నినాదాలు గట్టిగా వినిపిస్తున్నాయి. జనసేనలో పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేసిన డాక్టర్ పిల్లా శ్రీధర్ కు అవకాశం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల్లో మార్పు చెందుతుందా వేచి చూడాలి మరి.

4న ఐటీడీఏ ఎదుట ఆదివాసీల ధర్నా

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఈనెల 4వ తేదీన రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఏజెన్సీ ఏడు మండలాలు పరిధిలోని ఏడు తెగలకు చెందిన ఆదివాసీలు, నిరుద్యోగులంతా తరలిరావాలని ఆదివాసీ సంఘాల నాయకులు శనివారం పిలుపునిచ్చారు. జి.ఓ.3ను పునరుద్ధరించాలని, లేదంటే దాని స్థానంలో వేరే జీవో తీసుకువచ్చి చట్టం చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని డిపార్ట్మెంట్స్ లో ఉన్న అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ పోస్టులు అన్నీ స్థానిక ఆదివాసీలు తోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ 2024 లో ఆశ్రమ పాఠశాలల్లో 66 టీచర్ పోస్టులకు పెట్టిన జనరల్ రోస్టర్ పద్ధతిని రద్దు చేసి 66 పోస్టులు స్థానిక ఆదివాసీలకు మాత్రమే కేటాయించాలని కోరారు. అలాగే ఏ రాజకీయ పార్టీ అయితే జి.ఓ.3 ను పునరుద్ధరించి ఇంప్లిమెంట్ చేస్తుందో ఆ రాజకీయ పార్టీకే ఆదివాసీలు పూర్తి మద్దతు ఉంటుందని కోరుతూ ఏజెన్సీ ప్రాంతంలో అన్ని ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఆదివాసీ సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఆదివాసీ జేఏసీ, అఖిలపక్ష పార్టీలతో కలిపి సోమవారం రంపచోడవరం ఐటీడీఏ వద్ద ధర్నా ర్యాలీ కార్యక్రమం జరుగుతుందన్నారు. కాబట్టి ఆదివాసీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ జాతి కోసం, ఆదివాసీ హక్కులు కోసం ఒకరోజు త్యాగం చేసి సెలవు పెట్టుకొని హాజరు కావాలని కోరారు. ఆదివాసీ ప్రజలు, మహిళలు, విద్యార్థులు, మేధావులు, పెద్దలు, యువత పెద్ద మొత్తంలో ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆదివాసీ ఉద్యోగుల జేఏసీ నాయకులు కంగల శ్రీనివాస్, వై.విల్సన్ బాబు, సనాతన బాబు, జి నాగభూషణం, సిహెచ్. ప్రేమ్ కుమార్, కారం సూరిబాబు, కడబాల రాంబాబు, సిహెచ్.శుభ కృష్ణ, మడకం వరప్రసాద్ దొర, పొడియం పండు దొర, కుండ్ల ఆదిరెడ్డి, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

విద్య హక్కు చట్టాన్ని పరిరక్షించుకోవాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : పేదలకు అందాల్సిన విద్య దూరం అవుతోందని అందువల్ల విద్యాహక్కు చట్టాన్ని పరిరక్షించుకోవాలని పౌరహక్కుల పోరాట నేత, న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు అన్నారు. శనివారం కాకినాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో విద్యార్థుల సాధన కొరకు పిటిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును రాష్ట్ర అధ్యక్షుడు కొల్లపు వేణు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ముప్పాళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ దేశంలో అన్ని రాజ్యాంగ ప్రకారం నడుచుకుంటే విద్య మాత్రం ఎందుకు రాజ్యాంగం ప్రకారం నడుచుకోలేదంటూ ప్రశ్నించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యా రంగాన్ని బలోపేతం చేసి విద్యను పేదలకు దగ్గర చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సృజనాత్మక విద్యను అందించి పాఠ్యాంశాలలో దేశభక్తులు, చరిత్రకారుల గురించి పాఠ్యాంశాలు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యను కొనుక్కోవడం కాదని విద్యను అందుబాటులో తీసుకురావాలని ముప్పాళ్ళ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిటిఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి ములుగు కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్పర్సన్ పరమట భారతి, ట్రెజరర్ ఎస్కె కరీమున్నీసా, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాకిలేటి రవీంద్ర, బావిశెట్టి రామకృష్ణారావు, పెచ్చెట్టి వరప్రసాద్, అర్ధాల కుమార్ బాబు, నక్కా వెంకటరత్నం రాజు, అరుణ కుమారి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మత్స్యకారుల ఆందోళనకు జనసేన మద్దతు

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీలో చమురు కంపెనీల ఆంక్షల కారణంగా స్థానిక మత్స్యకారులు వేటలో జరుగుతున్న నష్టానికి చమురు కంపెనీలు ఇస్తున్న నష్టపరిహారంలో జరుగుతున్న విషయాలపై చేస్తున్న ఆందోళ శిబిరాన్ని శనివారం ముత్తా శశిధర్ సందర్శించి తన మద్దతుని ప్రకటించారు.ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈసమస్య గత పదిహేను సంవత్సరాలగా నలుగుతోందనీ అలాగే మోసపోతున్నామన్నారు. ఈప్రాంతంలో చమురు కనుగొన్న 2009 సంవత్సరం నుండీ తదనంతరం జరిగిన పరిణామాల్లో ఇక్కడున్న మత్స్యకారులకి అన్యాయం జరిగిందన్నారు. ఇది ప్రభుత్వం ద్వారా ఉత్పన్నమైన సమస్యగానీ, ప్రభుత్వంపై భారం పడే సమస్య అంతకన్నా కాదనీ, ఒక ప్రభుత్వ సంస్థ మరొక ప్రయివేటు సంస్థ వ్యాపారం చేసుకుంటూ వాళ్ళ సి.ఎస్.ఆర్. నిధులలోని ఇచ్చే డబ్బుతప్ప మరేదీ కాదన్నారు దీనివల్ల ప్రభుత్వం మీద భారం పడే సంఘటన అసలేకాదన్నారు. కానీ ఈప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు కానీ నాయకులుకానీ ఎందుకు వీటిపై మాట్లాడరని సూటిగా ప్రశ్నించారు. మనం ఈరోజు ఏటిమొగలో చూస్తే వేటకు వెళ్ళలేని స్థితిలో మత్స్యకరులు ఉన్నారనీ, దుమ్ములపేటలో చూస్తే స్థానిక మత్స్యకారులు కులవృత్తిని వదలి పెయింటింగ్ వృత్తికి కొందరు, ఆటో డ్రైవర్లుగా కొంతమంది మారి జీవనం భారంగా సాగిస్తున్నారన్నారు. దీనికి ప్రాథమిక కారణం పడవలపై వేటకి వెళ్ళలేని పరిస్థితి, వెళ్ళినా రిగ్గుల దరిదాపులలోకి కూడా వెళ్ళనీయకుండా చేయడం, వారి వలలను కోసేయడం లాంటి చర్యలతో నష్టపరుస్తున్నారని, మళ్ళీ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. దీనిని పూర్తిగా జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈసమస్యని పరిష్కరించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వొత్తిడి తీసుకురావలనీ అందుకు చిత్తశుద్ధి ఉండాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా పరిసర ప్రాంత మత్స్యకారులకు న్యాయంకై పోరాడవలసిన బాధ్యత ప్రతివొక్కరిపై ఉందనీ ఇది వాల్లు చేయలేదనీ కానీ జనసేనపార్టీ వీరికి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు.పవన్ కళ్యాణ్ ని గత కొన్ని నెలలు క్రితం ఆయన పర్యటనలో ఏటిమొగలోకి తాను తీసుకువచ్చిన విషయాన్ని ఈసందర్భంగా ముత్తా శశిధర్ గుర్తుచేసారు. ఆ సందర్భంలో పవన్ కళ్యాణ్‌కి స్థానిక మత్స్యకారులు పరిస్థితులు వివరించారనీ, మొన్న డిసెంబరులో కూడా విషయాన్ని ఆయనకి చెప్పారన్నారు. 25 మంది ఎం.పి.లు, 151 మంది ఎం.ఎల్.ఏ.లు ఉన్న అధికార పార్టీ కూడా నిర్లక్ష్యం చేసిందనీ, ఎన్నికలు సమీపిస్తున్న వేళ గత పదిరోజుల క్రితం లేని ప్రేమ ఒలకబోస్తూ మీ పోరాటానికి మద్దతు ప్రకటించడం కేవలం మొసలి కన్నీరు మాత్రమే అనీ, లేదంటే మూడు నెలలక్రితం మీరంతా ధర్నా చేసి కలక్టరు గారికి వినతిపత్రం ఇచ్చినప్పుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దీనిని రాజకీయాలకు అతీతంగా చూసి పోరాటం చేయాలనీ, అందుకు జనసేనపార్టీ ముందుంటుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు కాటాడి సత్యన్నారాయణ, కామాడి సుబ్బారావు, కొల్లు ప్రసాద్, పట్టా ఆదినారాయణ, కరి బూరయ్య, కాటాడి మల్లికార్జునరావు, ఓలేటి నూకరాజు, పాలెపు నూకరాజు, వరిపల్లి బలరాం, కటాడి ఆదినారాయణ, కర్రి సువర్ణరాజు, సిటీ ఆర్గనైజింగ్ శెక్రటరీ మడ్డు విజయ్ కుమార్, మొసా ఏసేబు, బర్రే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం అభ్యర్థిని మార్చండి

– తెలుగుదేశం మరియు జనసేన నాయకుల డిమాండ్

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం అసెంబ్లీ తెలుగుదేశం మరియు జనసేన ఉమ్మడి అభ్యర్థి విషయంలో ఇప్పటికే నానా రబస జరుగుతున్న విషం విదితమే. యితే శనివారం మధ్యాహ్నం సమయంలో తెలుగుదేశం నాయకు డొక్కా నాద్ బాబు ఇంటి వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష్యులు తోలేటి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం,జనసేన సమావేశంలో ముక్తకంటిగా మహాసేన రాజేష్ వద్దు,రాజేష్ గో బ్యాక్ స్థానిక అభ్యర్థి కావాలి అంటూ ప్లకార్డులు చేతపట్టుకుని నినాదాలు చేసారు. స్థానిక నాయకులను సంప్రదించకుండా అధిష్టానం నిర్ణయం తీసుకుందని, టికెట్ మార్చకుండా రాజేష్ కు పి.గన్నవరం టికెట్ ఇస్తే గెలుపు కష్టం అవుతుందని పలువురు నాయకులు తెలియజేసారు. కాబట్టి ఇప్పటికైనా అధిష్టానం రాజేష్ ను తప్పించి స్థానిక అభ్యర్థికి టికెట్ ఇస్తే గెలుపు సాధ్యం అవుతుందని సుమారుగా యాభై వేలకు పైగా మెజారిటీ ఓట్లతో గెలిపిస్తామని ఇరువురు నాయకులు ధీమాగా చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలో గల తెలుగుదేశం నాయకులు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయిద్దాం..

– పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : పోలియో చుక్కలు వేద్దాం!పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని, వరరామచంద్రాపురం, మండలం లోని, చిన్నమట్టపల్లి గ్రామంలో, మండలపరిషత్ ప్రాథమికపాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయుల, ఆధ్వర్యంలో పోలియో చుక్కలు వేయిద్దాం, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని భారీర్యాలీ చేయడం జరిగింది. నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదంతో,శ్లోకన్స్ మారుమోగింది. 0-5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి, పారదోలుదాం! పారదోలుదాం! పోలియోను పారదోలుదాం! అంటూ ర్యాలీలో నినాదాలు చేస్తూగ్రామస్తులను,పాదచారులనుఆలోచింపజేశారు. ర్యాలీని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ సున్నా నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు రెండే రెండు పోలియో చుక్కలు వేయించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.పొరపాటుననిర్లక్ష్యం చేస్తే! భవిష్యత్‌లో పిల్లలు అంగవైకల్యం బారినపడి నరకం అనుభవిస్తారని ఆయన హెచ్చరించారు. పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామస్తులను,పాదచారులను చైతన్యవంతం చేయాలనే ఉద్దేశంతో ర్యాలీ నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వై.లక్ష్మీసాయి కృష్ణకు ప్రావిజినల్ సర్టిఫికెట్ ప్రదానం

కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ది.02.03.2024 శనివారం ఉదయం విసి కాన్ఫరెన్స్ హాలు నందు యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె)లో బీటెక్ ఈసిఈతో మైనర్ ఇన్ సిఎస్ఈ పూర్తి చేసిన విద్యార్థి వై.లక్ష్మీసాయి కృష్ణకు ఉపకులపతి ప్రొ. జివిఆర్.ప్రసాదరాజు ప్రావిజినల్ సర్టిఫికెట్‌లను అందజేశారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ యుసిఇకెలో ఆర్19 రెగ్యులేషన్స్‌లో భాగంగా మొదటిసారిగా బీటెక్‌లో ఈసిఈ మరియు సిఎస్ఈతో ఆనర్స్ మరియు మైనర్స్‌లో కోర్సును ప్రారంభించడం జరిగిందని, యుసిఇకెలో మొత్తం 430మంది ప్రవేశాలు పొందగా వారిలో 53మంది విద్యార్థులు ఆనర్స్ మరియు మైనర్స్ చదివేందుకు అర్హత సాధించారన్నారు. ఎటువంటి బ్యాక్‌లాగ్స్ లేకుండా కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు బీటెక్ ఈసిఈ మైనర్ ఇన్ సిఎస్ఈ డిగ్రీ ప్రావిజినల్ సర్టిఫికెట్‌లను జారీ చేస్తున్నామన్నారు.యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఆనర్స్ మరియు మైనర్స్ చదివేందుకు అర్హత సాధించిన వారిలో ఎటువంటి బ్యాక్‌లాగ్స్ లేకుండా 8 సిజిపిఏ సాధించినవారికి ప్రావిజినల్ సర్టిఫికెట్‌లను జారీ చేస్తున్నామని, ఆరుగురు విద్యార్థులకు స్వీయ అభ్యాసన ద్వారా 20 అదనపు క్రెడిట్ పాయింట్స్ పొందడం ద్వారా ఆనర్స్ & మైనర్స్ డిగ్రీను పొందేందుకు అర్హత సాధించారన్నారు. వీరిలో ఆనర్స్‌కు సంబంధించి ఒక విద్యార్థి, మైనర్స్‌కు ఐదుగురు విద్యార్థులు ఉన్నారన్నారు. ఇందులో భాగంగా ఈసిఈ మైనర్ ఇన్ సిఎస్ఈ డిగ్రీ పూర్తి చేసిన వై.లక్ష్మీసాయి కృష్ణకు ఉపకులపతి చేతుల మీదుగా ప్రావిజినల్ సర్టిఫికెట్‌ను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ యు.వి.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

బాల్య దశలో ఉన్న చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ ఆటపాటలు నేర్పిస్తున్న అంగన్వాడి సేవలు వెలకట్టలేనివి

– అమ్మ ఒడి ఔషధం ద్వారా బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంది

– మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాలకు వచ్చే ప్రతి బిడ్డను లాలిస్తూ ఆటపాటలు నేర్పిస్తూ వారి ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ చిన్నారులు పట్ల మాతృమూర్తి గా సేవా బాధ్యతలను నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సేవలు ప్రశంసనీయమని జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం ధవలేశ్వరం జక్కంపూడి సీతారత్నం మెమోరియల్ హాల్‌లో నిర్వహించిన అంగన్వాడి టీచర్లు, సహాయకుల ఆత్మీయ సమావేశానికి మంత్రి వేణుగోపాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ మాట్లాడుతూ బాల్య దశలో అంగనవాడి కేంద్రంలో ఉన్న పిల్లలకు బాల్య దశ నుంచే వారి ఎదుగుదలకు మంచి పౌష్టికాహారాన్ని అందిస్తూ, ఆట పాటలను నేర్పుతూ పాటల రూపంలో చిన్ననాటి నుండే మంచి విద్యను అందిస్తూ భావితరాలకు మంచి పౌరులను అందించే దిశగా మాతృమూర్తులుగా అంగన్వాడీలు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.ఒకరిద్దరు పిల్లలను పెంచడంలో నానా అవస్థలు పడే తల్లు లున్న ప్రస్తుత సమాజంలో మీరు బాల్య దశలో ఉన్న అనేక మంది పిల్లలను సంరక్షించి , వారికి సేవలు అందించడం హర్షించ దగ్గ విషయం అన్నారు. అమ్మను మించిన దైవం లేదని అటువంటి పాత్రను పోషిస్తున్న మీరందరూ ధన్యులని మంత్రి పేర్కొన్నారు. మనకు అనేక కులాలు మతాలు ఉన్నాయని, వాటన్నింటి వాటన్నింటికీ గ్రంథాలు ఉన్నాయన్నారు. దేశంలో సంపన్నుడు పేదవాడనే వ్యత్యాసం లేకుండా భారత సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి మార్గదర్శకంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన సామాజిక గ్రంథం మైన రాజ్యాంగం ఫలితంగా మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పేదరికంలో పుట్టిన బిడ్డ కూలిగానే జీవించాలనే విధానానికి స్వస్తి పలికి వారు ఉన్నత చదువులను అభ్యసించే దిశగా సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అత్యంత ప్రోత్సాహాన్ని అందిస్తున్నారన్నారు. అందులో భాగంగానే అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించారన్నారు. ఇదే కాకుండా పేదరికంలో ఉన్న పిల్లలు ఉన్నత చదువులే లక్ష్యంగా వారిని ప్రోత్సహిస్తూ సీఎం జగన్మోహన్ రెడ్డి ఫీజు రియంబర్స్మెంట్, విద్యా కానుక, జగనన్న వసతి దీవెన,విద్యాదీవెన, విదేశీ విద్యా విధానాన్ని క్రమం తప్పకుండా అందిస్తున్నారు అన్నారు. గర్భస్థ శిశువు నుండి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు పేదవారి పిల్లల కొరకు పోషక విలువలతో కూడిన జగనన్న సంపూర్ణ ఆహారం ప్లస్ ను ప్రభుత్వం అందిస్తున్నారని అన్నారు. కష్టాల్లో ఉన్న పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ అధినేత పాలకుడిగా కాకుండా సేవకునిగా సీఎం జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. బాల్య దశలో ఉన్న చిన్నారులను ఐదేళ్లపాటు సాకి ఆటపాటలను నేర్పిస్తున్న అంగన్వాడి సేవలను మరువలేనివని మీరే మా ఆత్మీయ బంధువులని మంత్రి వేణుగోపాలకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నక్కా రాజబాబు, పెయ్యల రాజేష్, తలారి వరప్రసాద్, గూటంరాజు, పేట రామకృష్ణ అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

మార్చి మూడో తేదీ పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

– పెరవలి పీహెచ్సీ డాక్టర్ కృష్ణవేణి

పెరవలి, మేజర్ న్యూస్ : మార్చి మూడో తేదీ ఆదివారం దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా పెరవలి మండలంలోని అన్ని గ్రామాలలో ఆరోగ్య సిబ్బంది ఆశ వర్కర్లు పల్స్ పోలియో వ్యాక్సిన్ వేయటానికి సిద్ధంగా ఉంటారని పిల్లలు తల్లితండ్రులు తమకు ఎన్ని పనులు ఉన్నా అవన్నీ పక్కనపెట్టి తమ పిల్లల బంగారు భవిష్యత్తు ఆరోగ్యం కోసం తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని పెరవలి పిహెచ్సి డాక్టర్ కృష్ణవేణి కోరారు మార్చి రెండో తేదీ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ప్రతి ఒక్కరికి ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఇప్పటికె ఐపీవీ వ్యాక్సిన్ వేయించిన వారు కూడా ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చు అన్నారు. పిల్లల తల్లిదండ్రులు తమ తమ గ్రామాల్లో తమకు దగ్గరలో ఉన్న పల్స్ పోలియో కేంద్రానికి తమ పిల్లల్ని తీసుకుని వెళ్లి తమ పిల్లల ఆరోగ్యం కోసం కొంత సమయాన్ని కేటాయించి తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో పెరవలి పిహెచ్సి సిహెచ్ ఓ రమణమూర్తి సూపర్వైజర్ రాజేష్ హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రోడ్డుకు మరమ్మత్తులు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణ పరిధి రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. సామర్లకోట ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై అధ్వానంగా ఉన్న రోడ్డుకు గుంతలు పూడ్చి తారువేసేందుకు పనులు శనివారం ప్రారంభ మయ్యాయి. గత కొన్నాళ్లుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై పెద్ద పెద్ద గుంతలు పడి ఉండడంతో నిత్యం ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి పలు ప్రాంతాలకు ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఉండేది. కాగా ఎట్టకేలకు ఆర్ అండ్ బి అధికారులు ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఉన్న పెద్దపెద్ద గుంతల రోడ్డుకు మరమ్మత్తు పనులను చేపట్టారు. గతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి

రూ.16.60 లక్షలు మున్సిపల్ ఆశీలుపాట ఖరారు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో శనివారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మార్కెట్ ఆశీలు వేలంపాట మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఆశీలు వేలంపాటలో పిల్లా కొండబాబు రూ.16,60,000/-లకు మార్కెట్ ఆశీలను పాడి కైవసం చేసుకోవడం జరిగినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ వేలంపాటలో ముగ్గురు పాటదారులు పాల్గొన్నారు. క్రిత సంవత్సరం 2023-24లో రూ.14,25,000/-లకు వెళ్ళగా, ఈ సంవత్సరం రూ.2,35,000/- అదనంగా పురపాలక సంఘానికి ఆదాయం సమకూరినట్లు, అలాగే మేకల కబేళాకు 2024-25 సంవత్సరానికి ఎండి.గౌస్ రూ.42,200/-లకు పాడి పాట కైవసం చేసుకున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఈ వేలంపాటలలో మున్సిపల్ ఆర్వో వేదుల చంద్రశేఖరం, ఆర్ఐ డి.సుబ్రహ్మణ్యం, సిబ్బంది రామకృష్ణ, పాటదారులు పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన, అనుభవం

కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి కార్యవర్గ సభ్యులు కంటే

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, వడ్లమూరులో శనివారం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ కళాశాల, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయంపై అవగాహన మరియు పని అనుభవ కార్యక్రమం వ్యవసాయ కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో అగ్రికల్చర్ సిబ్బందికి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటే వీర్రాఘవరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని కావున ప్రతీ ఒక్క రైతు ఇటువంటి అవగాహన కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కళావతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రు.5.10 కోట్ల రూపాయలతో రహదారులు డ్రైనేజీ, త్రాగునీటికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుబడిం
- బాధ్యత మరిచిన వ్యక్తులు పాలకులు అయితే ప్రజలకు కష్టాలే మిగులుతాయి
- ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న 24/7 ప్రజలకు అందుబాటులో ఉండి పరిష్కరిస్తా
- పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా డిబిటి ద్వారా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేస్తున్నాం
- మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమండ్రి రూరల్, మేజర్ న్యూస్ : బాధ్యత మరిచిన వ్యక్తులు పాలకులు అయితే ప్రజలకు కష్టాలే మిగులుతాయని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి చెల్లిపోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. శనివారం రాజమండ్రి రూరల్ మండలం ధవళేశ్వరం గ్రామంలో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి 5.10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ప్రాంత ప్రజల అభివృద్ధి లక్ష్యంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించారన్నారు. నేను పాలకుడును కాదు సేవకుడిని మాత్రమేనని నియోజకవర్గ ప్రాంత ప్రజల అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న 24/7 ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రాజమండ్రి రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. నేను నియోజకవర్గానికి వచ్చినప్పటి నుంచి నెలా 10 రోజులుగా పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని మంత్రి అన్నారు. ధవలేశ్వరం మెయిన్ రోడ్ ప్రాంతం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక మురుకు కూపంలో దుర్గంధ భరితంగా ఉందేదని పేర్కొన్నారు. ఆ డ్రైనేజీలను క్లీన్ చేయించి మెరుగైన శానిటేషన్ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గం అభివృద్ధి లో భాగంగా రు.5.10 కోట్ల రూపాయలతో రహదారులు, డ్రైనేజిలు, త్రాగునీరు వంటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. ధవళేశ్వరం ప్రజలకు గోదావరి పక్కనే ఉన్నప్పటికీ గోదావరి నీటిని త్రాగేందుకు గత పాలకులు నిర్లక్ష్యం చేశారని తెలిపారు. తన పర్యటనలో భాగంగా వాస్తవాలను గ్రహించి తాగునీటికి అవసరమైన సంపును రు. 40 లక్షల రూపాయలతో మంజూరు చేయించడం జరిగిందని పనులు కూడా ప్రారంభించుకుంటున్నామన్నారు. ఇదే కాకుండా ఇప్పుడు ఉన్న రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు అదనంగా మరో ట్యాంకును నిర్మించే దిశగా అవసరమైన ప్రతిపాదనల ను ప్రభుత్వానికి నివేదిక రూపంలో అనుమతి కొరకు సంబంధిత ఇంజనీరింగ్ సమర్పించినట్లు తెలిపారు. గత పాలకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల అభివృద్ధికి నిర్లక్ష్యం చేస్తే... వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమ అభివృద్ధిని కాంక్షిస్తూ డిబిటి ద్వారా నేరుగా లబ్ధిదారులు ఖాతాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాన్ని దేశంలోనే ఎక్కడా లేని విధంగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఇది కదా సంక్షేమ పాలనకు నిదర్శనం అంటే అని మంత్రి స్పష్టం చేశారు. రూరల్ నియోజకవర్గం నుండి ఎన్నికైన గత పాలకులు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల పూర్తి నిర్లక్ష్యం వహించారన్నారు. బాధ్యత కలిగిన వ్యక్తులను ఎన్నుకోవడం వల్ల ఆ ప్రాంతం పూర్తి అభివృద్ధి చెందుతుందని మంత్రి స్థానిక ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రు. 30 లక్షల రూపాయలతో జనార్ధన స్వామి కాలనీ నందు అంతర్గత సిసి డ్రైన్ శంకుస్థాపన, కేత వారి వీధి, సుబ్బాయమ్మ పేట, సున్నం బట్టి వీధి, కొత్తపేట ప్రాంతాల్లో ఒక్కొక్కటి రు.20 లక్షల రూపాయలు చొప్పున నిర్మించనున్న డ్రైన్ లను మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేణుగోపాల వెంట ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు స్థానిక నాయకులు నక్క రాజబాబు, తలారి వరప్రసాద్, సాధనాల శివ, షట్టర్ భాష, ఎన్ వి శేఖర్, పెన్నాడ జయ ప్రసాద్, పుట్టా పరిష్ నాథ్, వి భాను ప్రసాద్, ఒంటెద్దు కృష్ణ, ఎం జాన్, గోలి దేవకుమార్, రేగుల రాజు, కొత్తపల్లి శివ, పట్టపగలు వెంకటలక్ష్మి, దేవులపల్లి సరిత రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆకలితో ఉన్నవారికి కాస్త అన్నం

- ఆపదలో ఉన్నవారికి చిన్న సహాయం
- బాధలో ఉన్నవారికి కొంచెం ఓదార్పు
- ప్రముఖ కవి నూనె రమేష్

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఆకలితో ఉన్నవారికి కొంచెం అన్నం పెట్టడం, ఆపదలో ఉన్నవారికి చిన్న సహాయం, బాధలో ఉన్నవారికి కొంచెం ఓదార్పు, రచనలతో సమాజంలో కొంచెం మార్పుకోసం ప్రయత్నం చేయడం ఆ భగవంతుడు ఇచ్చిన వరంగా భావిస్తూ,సమాజ మార్పుపై ప్రముఖ కవి,రచయిత నూనె రమేష్, తన ఆశయభావాలు,పంచుతూ ఉంటారు.ఎన్నో అవార్డులు!, అనుకున్నదానికన్నా ఆశించని స్థాయిలో సన్మానాలు జరిగినా! అయినా ఎక్కడా!పొంగి పోలేదు,కవితలు రాస్తూ అందరిమన్ననలు పొందుతున్నారు.పోలవరం ప్రాజెక్టుపై ప్రజల సమస్యలను విశధీకరిస్తూ ఎన్నో రచనలు చేశారు.రాస్తూనే ఉన్నారు!.ఓటు విలువ "బూత్ కెరుక" ఓటు ఒక ఆయుధం,ఐదేళ్లు ఎవరు పరిపాలన చేయాలి నిర్ణయాధికారం మన చేతుల్లో ఉందని కవితల ద్వారా చైతన్య పరచడం నూనె రమేష్,నైపుణ్యతకు నిదర్శనం. ఏదైతేనేం ప్రయత్నం ఆయన సొంతం,వినడం (వినకపోవడం) మన బాధ్యత,మద్యానికి,మాంసానికి, బిరియాణీకి, లొంగిపోకండి అంటూ ఎన్నో కవితలు (రచనలు)రూపంలో విప్లవశంఖాన్ని,ఉద్యమ రూపాన్ని అందించి శభాష్ అనిపించుకున్నారు.నూనె రమేష్, ఆయనలో...! ఆయన రచనలలో సామాజిక దృక్పథం కనిపిస్తుంది.నిరుపేద కుటుంబంలో జన్మించినా నిష్కలమైన నిర్మలమైన,సేవాభావాలు కలిగిన ఆదర్శమూర్తి,నూనె రమేష్,ప్రకృతి ప్రసాదించిన,నిర్మలమైన ప్రదేశాల్లో తనదైన శైలిలో పేదవాని కష్టాన్ని కళ్ళకు కట్టినట్లు రచనలు అందించడం,ఆయనకు వెన్నతో పెట్టినవిద్య.ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తే,ఆయన రచనలకు మరింత బలం చేకూరుతుందని ఆయనలో దాగిఉన్న ప్రతిభను పదిమందికి పంచే అవకాశం రావాలని ఆశిద్దాం..!

పిఠాపురంలో నూతన పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభం

- నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి దాడిశెట్టి రాజా

పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం పట్టణ పరిధిలో నూతనంగా నిర్మించిన పట్టణ పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర రహదారులు మరియు భవనములు శాఖ మంత్రి దాడిశెట్టి రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్, ఏలూరు రేంజ్ డీఐజీ జి వి జి అశోక్ కుమార్, కాకినాడ జిల్లా సతీష్ కుమార్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ నూతన భవనం ప్రారంభోత్సవం అతిరథ మహారాజుల మధ్య అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ... చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎంపీ వంగా గీత విశ్వనాథ్ మరియు ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి దాడిశెట్టి రాజా, స్థానిక ఎమ్మెల్యే పెండెం దొరబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, సకాలంలో భవన నిర్మాణానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి, తదితరులకు ధన్యవాదములు తెలిపారు. పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరింత చక్కగా పని చేసి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎంపీ వంగా గీత మాట్లాడుతూ... రూ. 70 లక్షల నిధులతో ఈ నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ పట్టణ ఎస్ఐ మురళీమోహన్, పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీలలో పతకాలు సాధించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

కాకినాడ, న్యూస్ : ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అంతర కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీలలో చక్కని ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అంతర కళాశాలల పవర్ లిఫ్టింగ్ పోటీలు స్థానిక పి ఆర్ ప్రభుత్వ కళాశాల కాకినాడలో జరిగాయి.ఈ పోటీలలో 93, 120 కిలోల విభాగంలో సిహెచ్ సిద్ధార్థ, డి సుశాంత్ ఆదిత్య బంగారు పతకాలను, 66 కిలోల విభాగంలో జి సాయి జయంత్, పి భాను చంద్ర రజిత, కాంస్య పతకాలను,57, 83,105 కిలోల విభాగంలో ఎం ఫణి వర్షిత్, కాకర్ల హర్ష వర్ధన్, కె హర్షవర్ధన్ రజిత పతకాలను సాధించారు.

ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని అన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ ఉదయ భాస్కర్, అధ్యాపకులు అభినందించారు.

ఎగుమతి కూలి రేట్లు పెంపుకై మోకాళ్ళపై నిరసన

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఎగుమతి కూలి రేట్లు పెంపుకై నాల్గోవరోజు సామర్లకోట బేవరేజ్ డిపో దగ్గర శనివారం మోకాళ్ళపై నిరసన తెలియజేసిన హమాలీ కార్మికులు ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.అప్పలరాజు మాట్లాడుతూ మద్యం ఎగుమతి, దిగుమతి పనులు ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయలు సమకూర్చడంలో హమాలీలు కీలక పాత్ర వహిస్తున్నప్పటికి ప్రభుత్వం ద్వారా ఏవిధమైన సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని అన్నారు. హమాలీలు దిగుమతి చేస్తున్నప్పుడు బీర్ బొటల్స్ పగిలి గాయాలపాలై వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారని కార్పొరేషన్ యాజమాన్యం నుండి ఏవిధమైన సహాయం లేదని ఆయన అన్నారు.రోజూ వచ్చు చాలా చాలని కూలితో హమాలీ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఈ పరిస్థితిలో కార్పొరేషన్ యాజమాన్యం కాంట్రాక్టర్ ను పిలిపించి చర్చలు జరిపి ఎగుమతి కూలి రేట్లు పెంచి హమాలీ కుటుంబాలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వి.కొండలరావు మాట్లాడుతూ ఎగుమతి కూలి పెంపుకై రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ది.5/3/24.న ఛలో విజయవాడ ఎం.డి కార్యాలయనికి హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి. ఆదినారాయణ అధిక సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

మేజిక్ ద్వారా ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్న స్టిక్ మనోహర్ సేవలు అభినందనీయం

- మనీ మేజిక్ పుస్తకాన్ని ఆవిష్కరించిన
- మంత్రి చెల్లుబోయిన వేణు



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మేజిక్ రంగంలో నిష్ణాతులైన డా. ఎస్ మనోహర్ రావు (స్టిక్ మనోహర్) మేజిక్ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడం, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయడమే కాకుండా రచయితగా తనదైన శైలిలో మనీ మేజిక్ పుస్తకాన్ని ప్రజలకి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని రాష్ట్ర బిసిసంక్షేమం,. ,సమాచార పౌరసంబంధాలు సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కొనియాడారు. శనివారం ఉదయం స్థానిక ఏవిఏ రోడ్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో
మనీ మేజిక్ పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. పుస్తక మొదటి ప్రతిని విశ్రాంత అడిషనల్ ఎస్పీ ఆర్. సత్యానందం కు మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ మనోహర్ పోలీస్ శాఖలో ఎస్ఐగా ప్రవేశించి అడిషనల్ ఎస్పీగా బాధ్యతలను నిర్వర్తించారని, తనకి ఎప్పటినుంచో మనోహర్‌తో పరిచయం ఉందని, తాను రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగినట్లే మనోహర్ మ్యాజిక్ రంగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంతోపాటు పీహెచ్డీ చేయడం ముదావహమన్నారు. గతంలో అగ్గిపుల్లలతో మేజిక్ పుస్తకం ద్వారా మేజిక్ ను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకొచ్చిన మనోహర్ తాజాగా మనీ మ్యాజిక్ పుస్తకాన్ని తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. డాక్టర్ ఎస్ మనోహర రావు (స్టిక్ మనోహర్) మాట్లాడుతూ అగ్గిపుల్లలతో మేజిక్ పుస్తకం స్ఫూర్తితో మేజిక్‌లో ప్రత్యేకతతో కూడిన అంశాలను రాయాలనే ఉద్దేశంతో కరెన్సీ నోట్లు , నాణేలతో కూడిన 52 మేజిక్ అంశాలను ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు.

ఈ పుస్తకాన్ని తన సోదరుడు ఎస్.సత్య భాస్కర రావు, భూదేవిలకు అంకితం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మనోహర్ సతీమణి సోమేశ్వరి దేవి, కుమార్తె పుష్యమి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వెదురు ఉత్పత్తులు చేసే గిరిజనులకు ప్రోత్సాహం

- ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం, మేజర్న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో వెదురు ఉత్పత్తులు తయారు చేసే గిరిజనులను ప్రోత్సహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. రంపచోడవరం మండలం వేములకొండ పంచాయతీ పరిధిలోని సూర్లవాడ గ్రామంలో వెదురుతో తయారు చేసే ఉత్పత్తుల కేంద్రాన్ని ఐటీడీఏ పీవో శనివారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో వెదురుతో తయారుచేసే ఉత్పత్తులతో గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వెదురు ఉత్పత్తులకు సంబంధించిన శిక్షణకు దరఖాస్తు చేసుకున్న వారికి రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో 30 రోజులపాటు శిక్షణతోపాటు భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వెదురుతో తయారు చేసే ఉత్పత్తులకు శిక్షణ పొంది, తయారు చేసిన వాటిని మైదాన ప్రాంతాల్లోని కొన్ని సిటీల్లో మార్కెట్‌కు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే వెదురుతో తయారు చేసే ఉత్పత్తుల శిక్షణ కొరకు దరఖాస్తులు కోరడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం రాకోట గ్రామాన్ని సందర్శించి, గిరిజనులతో మాట్లాడం జరిగింది. తమ గ్రామంలో త్రాగునీరు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ అధికారి దృష్టికి గ్రామస్తులు తీసుకురావడం జరిగింది. వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు, జివికె సిబ్బంది పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ సీటును శెట్టిబలిజలకే కేటాయించాలి

- లేనిపక్షంలో స్వతంత్రంగా పోటీ

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ సీటును రాజకీయ ప్రధాన పార్టీలన్నీ ఆ నియోజకవర్గంలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన శెట్టిబలిజ సామాజిక వర్గీయులకే కేటాయించాలని శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా డిమాండ్ చేశాయి. ఈ మేరకు వారు కాకినాడలో విలేకరులతో సమావేశం నిర్వహించి ఆవేదనను వ్యక్తం చేశాయి. శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసంశెట్టి భీమరాజు, సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కర్రి గోపాలకృష్ణలు విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ రూరల్ అసెంబ్లీ సీటు గత కొంతకాలంగా శెట్టిబలిజ సామాజిక వర్గీయులకు ఏదో ఒక పార్టీ కేటాయిస్తుందని ఈసారి అది జరగలేదన్నారు. కావున రూరల్ సీటును శెట్టిబలిజలకే కేటాయించాలని అలాగే ఇతర నియోజకవర్గాల్లో బీసీ సామాజిక వర్గానికి కేటాయిస్తే వారికే తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కాకినాడ రూరల్లో శెట్టిబలిజలకు సీటు కేటాయించని పక్షంలో తామే ఒక అభ్యర్థిని ఎంపిక చేసి స్వతంత్రంగా పోటీ చేసి తమ ఓట్లను తామే వేసుకుంటామంటూ నాగేశ్వరరావు, భీమరాజు, గోపాలకృష్ణలు చెప్పారు. శెట్టిబలిజలను అనిచివేతకు కుట్ర జరుగుతోందని వారికి మా సత్తా చూపిస్తామని శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం మహిళా అధ్యక్షురాలు రాయుడు దుర్గ హెచ్చరించారు. సీటు కేటాయించిన వారిని ఆరాధిస్తామని ఆమె చెప్పారు.ఈ సమావేశంలో బీసీ వెల్ఫేర్, జన జాగృతి నాయకులు రాయుడు సుధాకర్, మేడిశెట్టి లక్ష్మణరావు, పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ

చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలంలోని తులసిపాక పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరగబోయే జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సి పరిధిలో లో ఉన్న గ్రామాలలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ గ్రామంలో పల్స్ పోలియో అవగాహన కొరకు ఆటోతో మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, చింతూరు హెడ్ క్వార్టర్ నందు పాఠశాల విద్యార్థులతో చింతూరు డిప్యూటీ ఆఫీస్ నుండి చింతూరు మెయిన్ సెంటర్ వరకు పోలియో రహిత సమాజం కొరకు..0-5 సంవత్సరాల పిల్లల నిండు జీవితానికి.. రెండు చుక్కలు అని... మన పంతం.. పోలియో అంతం.. అని నినాదాలు ఇస్తూ ర్యాలీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంని ఉద్దేశించి పీహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5సంవత్సరాల పిల్లల వరకు ఉన్న 1,467 మంది తప్పనిసరిగా వేయించుకోవాలని, అన్ని గ్రామాలలో పోలియో బూత్‌లు ఏర్పాటు చేసి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలియచేయడం జరిగినది. పీహెచ్‌సి పరిధిలో ఉన్న 1467 మంది 0-5 సంవత్సరాల పిల్లల కొరకు 50 పల్స్ పోలియో బూత్‌లకు, 4 రూట్‌లు, నలుగురు రూట్ సూపర్వైజర్లు ద్వారా, 4 వాహనాల ద్వారా పోలియో వాక్సిన్ పోలియో బూత్‌లకు అందచేయడం జరుగుతుంది అని అన్నారు. 5 సంవత్సరాలలోపు పిల్లలందరూ, తులసిపాక పీహెచ్‌సి పరిధిలో ఉన్న 5 సంవత్సరాలలోపు పిల్లలందరూ తప్పనిసరిగా మీ గ్రామంలోని పల్స్ పోలియో బూత్ ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రం లేదా పాఠశాల లో తప్పనిసరి పోలియోచుక్కలు వేయించాలని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో డా. ఉదయకుమార్ రెడ్డి,ఎంపిహెచ్ఈఓముక్తాశ్వరావు,హెచ్‌వి సరోజిని, ఎం.ఎల్.హెచ్.పి.ఎన్., ఏఎన్ఎంలు, ఫార్మసిస్ట్ పి.నరేష్ మరియు ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

దేశభవిష్యత్తు ప్రమాదంలో ఉంది -సి.పి.ఎం.పార్టీ

వి.ఆర్.పురం,మేజర్న్యూస్: దేశభవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలోఉందని సి.పి.ఎం .పార్టీ జిల్లానాయకులు పూనెం సత్యనారాయణ, ఆరోపించారు. శనివారం మండల పరిధిలోని జీడిగుప్ప,ములకపల్లి,గ్రామాల్లో క్యాంపెయన్ చేశారు.ఈ సందర్భంగా పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ!(కమ్యూనిస్టులు)సి.పి.ఎం.పార్టీ బలంగా ఉండటం ప్రజలకు,కార్మిక సంఘాలకు, ఎంతో అవసరమని ఆయన అన్నారు.ప్రజలకోసం పోరాటం చేయడానికో,ప్రజల,కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించడానికో కాదని,నేడు దేశానికి విద్వేషాలను అనుమతించని, ప్రగతిశీల వాతావరణం కావాలి,అది సి.పి.ఎం.పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టంచేశారు.

కూలిపోతున్న ప్రజాస్వామ్య విలువలు కాపాడుకోవడానికి,రాజ్యాంగనియమాలు రక్షించబడటానికి, కమ్యూనిస్టులు, కావాలని ఆయన చెప్పారు. మతాన్ని అడ్డం పెట్టుకొని,రాజకీయాలుచేసేపార్టీలను బంగాళాఖాతంలో కలపాలని ఆయన పిలుపునిచ్చారు.అధికార పార్టీ,ఈఐదేళ్లు మాటలతో కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు.ఎలక్షన్ దగ్గర పడుతుండటంతో హడావుడి మొదలైందని,మాయాజాలం, మాటలకు మోసపోవద్దని ఆయన సూచించారు.పోలవరం నష్ట పర

శృంగార వల్లభ స్వామి దర్శనానికి పాటెత్తిన భక్తులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్యాణాధికారి వడ్డి శ్రీనివాసరావు, మరియు దేవస్థాన ఛైర్మన్ కర్రి జగదీశ్వరరావులు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.4,11,640/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.95,518/-లు, కేశఖండన ద్వారా రూ.8,400/-, తులాభారం ద్వారా రూ.300/- వెరశి రూ.5,15,858/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. స్వామివారిని పుష్పాలతో అలంకరించడం జరిగింది.

అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

6వ రోజు కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న శ్రీ విశ్వవిద్యానఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా

– ఘనంగా భీమశంకర స్వామి కళ్యాణం నవగ్రహ హోమం నిర్వహణ

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం మార్చి 2వ తేదీ శనివారం 6వ రోజు విగ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన, గోపూజ, మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, నవగ్రహ హోమం ,వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని భీమశంకర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఠాపురం విశ్వవిద్యాల ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి సద్గురువర్యులు డాక్టర్ అమర్ అలీషా హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటిపార్థివలింగాలకు అభిషేకం నిర్వహించారు. పులిహోర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఒక భగవంతు సంకల్పంతో ఈ కోటి మహా రుద్రాభిషేకం నిర్వహించడం ప్రతిరోజ ఏదో ఒక పీఠం నుంచి ఒక పీఠాధిపతి నీ తీసుకొచ్చి ఆశీస్సులు అందించడం.భక్తి తత్వాలు వినిపించడం

పీఠాధిపతులు ఆశీస్సులు అందించడం జరుగుతుందని ఈ మహోన్నత కార్యక్రమం ఏర్పాటు చేసిన జ్యోతుల నెహ్రూకి భగవత్ సంకల్పం తోడై మరెన్నో కార్యక్రమాలు చేయాలని భగవత్ సంకల్పం నెహ్రూ కుటుంబం పొందుతూ ఈ చుట్టుపక్క ప్రాంతాల భక్తులకు అందించడం ఓ గొప్ప మహోన్నత కార్యక్రమం అన్నారు. ఈ అద్భుతమైన ప్రదేశంలో అందరూ కూర్చుని భగవత్ సంకల్పాన్ని ఏకత్వంలో భిన్నత్వంగా నిర్వహించడం. మనందరం కూడా ఆ భగవాన్ సంకల్పం పొందుతూ అందరికీ కూడా అందాలని ఆశిస్తూ ముందుకు సాగాలని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేయాలంటే సామాన్యమైన విషయం కాదని ఒక భగవత్ సంకల్పం ఉన్నప్పుడే ఇటువంటివి సాధ్యపడతాయని అన్నారు. గోకవరం కు చెందిన ఆధ్యాత్మిక భక్తుడు తోట సాయి శివతత్వం, రామ తత్వం గురించి భక్తులకు వివరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కుంచె రాజా, జీనుమణి బాబు, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, పాఠం శెట్టి రవి, కుంచే రామకృష్ణ, సూరంపాలెం బాలు,యల్లమిల్లి సీఎం,పాఠం శెట్టిబాబ్జి,వేలాదిగాభక్తులు తరలివచ్చారు.

ప్రయాణికుడి నుంచి నగదు అపరణ

-తెలిసిన వాళ్లే కొట్టేసిన వైనం
-దొంగలనుపట్టుకుని..
నగదును భాధితుడికి అప్పగించిన పోలీసులు

గోపాలపురం, మేజర్ న్యూస్ : కొన్ని సందర్భాల్లో తెలిసిన వారి వల్లే మనం మోసపోతాం.. నమ్మిన వాళ్లే నట్టేట ముంచే సందర్భాలు ఎన్నో చూస్తాం..సరిగ్గా అదే జరిగింది. రూ.7.50 లక్షల నగదును తెలిసిన వాళ్లే ఒక వ్యక్తి దగ్గర నుంచి అపహరించిన ఘటన గోపాలపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. అయితే పోలీసులు 24గంటల్లోనే దొంగలను పట్టుకుని బాధితుడికి ఆ సొమ్ము మొత్తాన్ని అప్పగించారు. కొవ్వూరు డిఎస్పీ సిహెచ్.రామారావు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం ముగులు జిల్లాకు చెందిన హనుమంతరావు అపరాల వ్యాపారి వద్ద మండపేటకు చెందిన వి.సాయిబాబా వద్ద పనిచేస్తున్నాడు. శుక్రవారం కాకినాడలోని ఓ వ్యాపారికి అపరాలు అమ్మినందుకు గాను వచ్చిన రూ.7.50లక్షల నగదును తీసుకుని కాకినాడ నుంచి రాజమహేంద్రవరం వచ్చాడు. అక్కడ నుంచి తన ఇంటికి వెళ్లే నేపథ్యంలో రాజమహేంద్రవరం నుంచి మణుగూరు వెళ్లే బస్సు ఎక్కాడు. అదే బస్సులో విజయకుమారి, మణికుమార్ అనే అత్తా, అల్లుడు అనే ఇద్దరు ఎక్కారు. ఈ ఇద్దరు సాయిబాబాకు తెలియడంతో ఎక్కడికి వెళుతున్నావని సాయిబాబాను పలకరించారు. విషయం మొత్తం చెప్పాడు. మీరు ఎక్కడికి వెళుతున్నారని ఇద్దరిని అడగ్గా మేడారం జాతరకు వెళుతున్నామని బదులిచ్చారు.

సరిగ్గా గోపాలపురం వచ్చేసరికి సాయిబాబా నిద్రలోకి జారుకున్నాడు. అదును చూసుకున్న ఈ ఇద్దరు సాయిబాబా దగ్గర ఉన్న రూ.7.50లక్షల నగదును మహిళలు దొంగిలించి బస్సు దిగివేశారు. దొంత దూరం వెళ్లిన తరువాత మెలుకు వచ్చి సంచిని చూడగా లేకపోవడంతో గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో గోపాలపురం ఎస్ఐ కె.సతీష్ మండపేటలో వారిని గుర్తించి వారి నుంచి రూ.7.45లక్షల సొమ్మును స్వాదీనం చేసుకుని బాధితుడికి ఇచ్చారు. దొంగలను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కేసు ఛేదించే విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సతీష్, బృందాన్ని పోలీసు అధికారులు ప్రసంసించారు.

4న చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : ఏజెన్సీలో గిరిజన నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి, జీవో నెంబర్ 3 పటిష్ట అమలుకై ఈ నెల 4న గిరిజన సంఘం,ఆదివాసి జేఏసీ, గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగే చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని గిరిజనులు జయప్రదం చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని ఉర్లాకులపాడు గ్రామంలో గిరిజన సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న స్థానిక నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.మొన్న ఏకలవ్య పాఠశాలలో నియామకాలు, ఐసిడిఎస్ ఇతర శాఖలో నియామకాలు గిరిజనేతరులతో భర్తీ చేయడం అన్యాయమన్నారుఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన డీఎస్సీలో కేవలం రెండు శాతం సీట్లు మాత్రమే గిరిజనులకు కేటాయించడం దారుణమన్నారు.,ఏజెన్సీ ప్రాంతంలో మా ఉద్యోగాలు మాకు ఇవ్వాలని గిరిజనుల మొరపెట్టుకున్న ప్రభుత్వముకు చీమ కుట్టినట్టులేదని ఆవేదన వ్యక్తం చేశారు., ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్నై ఆర్డినెన్స్ తక్షణం జారీ చేయాలని డిమాండ్ చేశారు,.గిరిజనులు హక్కులు చట్టాలు పటిష్ట అమలకై, గిరిజన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలకై,జీవో నెంబర్ 3 పటిష్ట అమలకై నాలుగు రంపచోడవరం ఐటీడీఏ వద్ద జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున ఉద్యోగ,ఉపాధ్యాయులు, గిరిజన ఆదివాసి జేఏసీ సంఘాల నాయకులు, చదువుకున్న గిరిజన నిరుద్యోగ యువత తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు గిరిజన సంఘం నేతలు కోసూరి అప్పలరాజు, జోగిరెడ్డి, వీరబాబు, గోపి తదితరులు వున్నారు.

పోలియో రహిత సమాజం నిర్మిద్దాం

– ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ తొగరు మూర్తి

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణం నందు మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పోలియో వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు తొగరు మూర్తి విచ్చేసి మాట్లాడుతూ ఐదు సంవత్సరంలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తును కాపాడాలని పిలుపునిచ్చారు.ఈ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాపించే వ్యాధి. ఈ పోలియో వాది మురికి నీళ్లు, మురికి చేతులు, అపరిశుభ్రమైన ఆహారం వల్ల ఈ వ్యాధి సోకుతుంది. అందుచేత చేతులు శుభ్రత, నీటి శుభ్రత, ఆహార శుభ్రత పాటించి, పరిసరాల శానిటేషన్ వంటివి పాటిస్తూ ఉండాలన్నారు. వీటితోపాటు తప్పనిసరిగా మన ఇంటిలో పుట్టినప్పటినుంచి ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు ప్రభుత్వాలు ఉచితంగా అందించే పోలియో చుక్కలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరికి వేయించాలని మూర్తి తెలిపారు. తుమ్మినా దగ్గినా మనిషి తుంపరలలోని లాలాజలం నుంచి కూడా పిల్లలకు పోలియే వైరస్ సోకుతుంది. కాబట్టి ప్రతీ ఒక్కరు చంటి పిల్లల దగ్గర జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలోని ప్రభుత్వ ఆస్పత్రిలోనూ మీరు ప్రయాణించే బస్టాండ్‌లోను ప్రభుత్వంవారు ఈ పోలియో చుక్కలను వేస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు పిల్లలకు పోలియో చుక్కలు వేయించుకోమని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం మోడరన్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పట్టణంలో ర్యాలీగా వెళుతూ పోలియో చుక్కలు వేయించండి... పోలియో వ్యాధిని నిరోధించండి అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుధాకర్, సాయి, మాణిక్యం, మోడరన్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శనివారం ఉదయం సి ఎస్ క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యస్ జవహర్ రెడ్డి భూముల రిజిస్ట్రేషన్, రీ సర్వే, ఇనాం అసైన్ ల్యాండ్, ఎస్ టి పి ఐ , హౌసింగ్ , వైద్య ఆరోగ్య, ఆరోగ్యశ్రీ పంచాయతి రాజ్ , ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పల్స్ పోలియో , పప్పు ధాన్యాల సేకరణ , అంశాలపై కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కే . మాధవీలత , జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత జిల్లా ప్రగతిపై సమగ్ర నివేదికను వివరిస్తూ, మార్చి 3వ తేదీన జిల్లాలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలియ చేశారు. 1,90,479 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 1060 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. 47 సంచార బృందాలు, 60 సంచార వాహనాలు, 4454 మంది సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలియచేశారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద 48 లక్షల పని దినాలకు గాను 46.71 లక్షలు (97.32 శాతం) సాధించినట్లు తెలిపారు. ప్రాధాన్యత భవనాలు కింద 347 అర్హికే లకి గానూ 298 పూర్తి చేశామని, వాటిలో 235 ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామ సచివాలయ భవనాలు 377 కి గాను 344 పూర్తి చేసి 296 ప్రారంభించామని, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్స్ 258 కి గాను 214 పూర్తి చేసి, 180 ప్రారంభించినట్లు తెలియ చేశారు. మిగిలిన భవనాలు కూడా ప్రజా ప్రతినిధులు ద్వారా ప్రారంభించనున్నట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష 2 వ విడతలో భాగంగా 168 గ్రామీణ 54 పట్టణ పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించి 92,438 మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. సగటున 416 మందికి వైద్య సేవలు అందించడం, సగటున ప్రతి శిబిరంలో 1087 వైద్య పరీక్షలను నిర్వహించినట్లు తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, సిపివో ఎల్. అప్పల కొండ, డ్వామా పిడి ఏ . ముఖ లింగం, వైద్యాధికారులు డా కె. వేంకటేశ్వర రావు, డా సూర్య ప్రభ, డా ఎన్. సనత్ కుమారి, డా పి. ప్రియాంక, ఆర్ డబ్ల్యు ఎస్ డి. బాల శంకరరావు, డిపివో డి. రాంబాబు , ఏస్ ఈ పిఆర్ ఎమ్ డి అలిముల్లా, జిల్లా సర్వే అధికారి ఎమ్.. జోష్యుల , జిల్లా పరిశ్రమల అధికారి బి. వేంకటేశ్వర రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎమ్. భాను ప్రకాష్, పి. సువర్ణ , తదితరులు పాల్గొన్నారు

సార్వత్రిక ఎన్నికల్లో యువత భాగస్వాములు కావాలి

– అసోసియేట్ డీన్ డాక్టర్ చవాన్ శ్యామరాజ్ నాయక్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో యువత భాగస్వాములు కావాలని, యువ ఓటర్లు బయటకు వచ్చి ఓటు వేయమని ప్రజలను ప్రోత్సహించాలని అసోసియేట్ డీన్ డాక్టర్ చవాన్ శ్యామరాజ్ నాయక్ పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల– కళాశాల లో శనివారం మేరా పెహ్లా ఓట్ దేశ్ కే లియే (నా మొదటి ఓటు దేశానికే) ప్రచార కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చవాన్ శ్యామరాజ్ నాయక్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల్లో యువత సార్వత్రిక భాగస్వాములు కావాలని, యువ ఓటర్లు బయటకు వచ్చి ఓటు వేయమని ప్రజలను ప్రోత్సహించాలని మరియు ఎన్నికల ప్రాముఖ్యతను దేశం యొక్క భవిష్యత్తు కోసం ఓటు వేయడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అంతేకాకుండా దేశంలోని యువత తమ గళాన్ని వినిపించాలని తొలిసారిగా ఓటు వేసే యువ ఓటర్లుకు తమ ఓటు హక్కును పెద్ద ఎత్తున వినియోగించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరి 28 నుంచి మార్చ్ 6, 2024 వరకు మేరా పెహ్లా ఓట్ దేశ్ కే లియే (నా మొదటి ఓటు దేశానికే) ఇచ్చిన పిలుపుమేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ పి అమ్మాజీ, డాక్టర్ జి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు మరియు బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మేజిక్ ద్వారా ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తున్న స్టిక్ మనోహర్ సేవలు అభినందనీయం

– మనీ మేజిక్ పుస్తకాన్ని ఆవిష్కరించిన
– మంత్రి చెల్లుబోయిన వేణు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మేజిక్ రంగంలో నిష్ణాతులైన డా. ఎస్ మనోహర్ రావు (స్టిక్ మనోహర్) మేజిక్ ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడం, మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయడమే కాకుండా రచయితగా తనదైన శైలిలో మనీ మేజిక్ పుస్తకాన్ని ప్రజలకి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయ మని రాష్ట్ర బిసిసంక్షేమం,. ,సమాచార పౌరసంబంధాలు సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ కొనియాడారు. శనివారం ఉదయం స్థానిక ఏవిఏ రోడ్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మనీ మేజిక్ పుస్తకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. పుస్తక మొదటి ప్రతిని విశ్రాంత అడిషనల్ ఎస్పీ ఆర్. సత్యానందం కు మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ మనోహర్ పోలీస్ శాఖలో ఎస్ఐ గా ప్రవేశించి అడిషనల్ ఎస్పీగా బాధ్యతలను నిర్వర్తించారని, తనకి ఎప్పటినుంచో మనోహర్‌తో పరిచయం ఉందని , తాను రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగినట్లే మనోహర్ మ్యాజిక్ రంగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడంతోపాటు పీహెచ్డీ చేయడం ముదావహమన్నారు. గతంలో అగ్గిపుల్లలతో మేజిక్ పుస్తకం ద్వారా మేజిక్ ను ప్రతి ఒక్కరికి అందుబాటులోకి తీసుకొచ్చిన మనోహర్ తాజాగా మనీ మ్యాజిక్ పుస్తకాన్ని తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. డాక్టర్ ఎస్ మనోహర రావు (స్టిక్ మనోహర్) మాట్లాడుతూ అగ్గిపుల్లలతో మేజిక్ పుస్తకం స్ఫూర్తి తో మేజిక్ లో ప్రత్యేకతతో కూడిన అంశాలను రాయాలనే ఉద్దేశంతో కరెన్సీ నోట్లు , నాణేలతో కూడిన 52 మేజిక్ అంశాలను ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని తన సోదరుడు ఎస్.సత్య భాస్కర రావు, భూదేవిలకు అంకితం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మనోహర్ సతీమణి సోమేశ్వరి దేవి, కుమార్తె పుష్యమి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురంలో విస్తృతంగా టిడిపి ప్రచారం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప శనివారం 15వ వార్డులో టిడిపి ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం శ్రమిస్తున్నారని, దానిలో భాగంగానే సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని, ఈ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి ఎంతో లబ్ది పొందుతారని, కావున రాబోయే ఎన్నికలలో టిడిపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబురాజు, పట్టణ టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ, నిమ్మకాయల రంగనాగ్, తూతిక రాజు, పట్టణ టిడిపి నాయకులు బొడ్డు ఉదయ్‌శంకర్, కందుల నరేష్ కుమార్, ఎండి.ఆరిఫ్ఆలీ, బాలు, మాజీ కౌన్సిలర్ రాయవరపు వరలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ కొరిపూరి రాజు, వేదుల సుబ్రహ్మణ్యం, త్రినిటి శాస్త్రి, యాళ్ళ వీరబాబు, అన్నాబత్తుల అంజిబాబు, వందలాది సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివేకా కుమార్తె ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి...

కొత్తపేట, మేజర్ న్యూస్ : వైయస్ వివేకానందరెడ్డి హత్య నారాసుర చరిత్ర అని ఎంత గగ్గోలు పెట్టినా చివరికి గొడ్డలి వేటు చరిత్ర ఎవరిదో వివేకా కుమార్తె సునీత చెబుతుందని కొత్తపేటజ్ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు.మండలంలోని వాడపాలెం ఆయన స్వగృహం వద్ద జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సొంత బాబాయిని ఎవరు పొట్టనపెట్టుకున్నారో ప్రజలకు పూర్తిగా అర్థమైందని తెలిపారు.గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయాడని జగన్ కు ఎలా తెలుసని చెల్లెలు సునీత అడిగే ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పగలిగే ధైర్యం వైసీపీ నాయకులకు వుందా అని ప్రశ్నించారు.మొదట సిబిఐ విచారణ కోరిన జగన్ ఆ విషయాన్ని అధికారంలోకి వచ్చిన తరువాత తుంగలోకి తొక్కారని సునీత కూడా సీబీఐ విచారణ అడుగుతానంటే ఎందుకు ఒప్పుకోలేదో జగన్ ప్రజలకు వివరించాలని అన్నారు. సీబీఐతో జగన్ దోబూచులాడుతుంట ఎవరిని రక్షించడానికో ప్రజలు గమనించారని అన్నారు.సొంత తల్లిని చెల్లిని గెంటేసిన జగన్ బాబాయి కుమార్తె సునీత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ముందా అని సత్యానందరావు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాసరావు ముత్యాల బాబ్జి బూసి భాస్కరావు పల్లి యేసు రెడ్డి తాతాజీ,చవల జగన్నాధం యేలిశెట్టి చిన్న సిద్దబత్తుల బహుదూర్ గనిశెట్టి వీరేశ్ పప్పుల బుజ్జి కడియం చిన్నా తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసమే విజయవాడ వెళ్ళా...

– నాపై వచ్చే వార్తలు పుకార్లు మాత్రమే...నిజం కాదు
– పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్
వంగా గీత విశ్వనాథ్

పిఠాపురం, మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి పనుల నిమిత్తం విజయవాడ వెళ్లానని, నాకు తాడేపల్లి నుంచి పిలుపు వచ్చింది అంటూ... పలు ఛానళు పత్రికలలో ప్రసారమవుతున్న వార్తలు వట్టి పుకార్లేనని, వాస్తవాలు కాదని కాకినాడ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గంగా గీతా విశ్వనాథ్ అన్నారు. పిఠాపురంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన గీత విలేకరులతో మాట్లాడారు. నియోజవర్గంలో 63 సచివాలయాలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక సచివాలయానికి రూ. 20 లక్షలు చొప్పున రూ. 12.5 కోట్ల రూపాయలు కేటాయించారని, నేను ఇన్చార్జిగా వచ్చిన తర్వాత నియోజవర్గంలో కొన్ని రకాల సమస్యలు నా దృష్టికి వచ్చాయని, సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నిమిత్తం మరియు దేవాలయాలకు సంబంధించిన పనుల నిమిత్తం ఆయా శాఖల మంత్రులని కలిసేందుకు వెళ్లానని తెలిపారు. నాకు ఏదో పిలుపువచ్చినట్టుగా వచ్చిన వార్తలు వట్టి పుకార్లేనని, వాస్తవం కాదని ఆమె అన్నారు.

మరో 100 గ్రామాల్లో జగనన్న పాలవెల్లువ పథకం విస్తరణ - జేడి

కాకినాడ,మేజర్న్యూస్ : జిల్లాలో తొలి దశగా 8 మండలాల్లో విజయవంతమైన జగనన్న పాలవెల్లువ పథకాన్ని రెండవ దశగా మరిన్ని మండలాల్లో విస్తరించేందుకు రంగం సిద్ధం చేసామని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరక్టర్ డా.ఎస్.సూర్యప్రకాశరావు తెలియజేశారు. తొలిదశలో జిల్లాలోని తుని, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి, తొండంగి, గొల్లప్రోలు, ఉప్పాడ కొత్తపల్లి, పిఠాపురం మండలాల్లోని 96 గ్రామాల్లో ఈ పథకం క్రింద అమూల్ పాల కేంద్రాల ద్వారా పాల సేకరణ జరుగుతోందని జేడి తెలిపారు. ఆరంభంలో 519 మంది మహిళా పాడిరైతుల నుండి 1150 లీటర్ల సేకరణతో ప్రారంభమైన పాల సేకరణ ప్రస్తుతం 17 వేల లీటర్ల స్థాయికి చేరుకుందని, 2,634 మంది మహిళా పాడి రైతులు ఈ కేంద్రాలకు పాలు విక్రయించి అదనపు ఆదాయంతో లబ్ది పొందుతున్నారని ఆయన తెలియజేశారు.తొలి దశ విజయం అందించిన స్ఫూర్తితో జిల్లాలోని కరప, కాకినాడ రూరల్, సామర్లకోట, పెదపూడి, జగ్గంపేట, కిర్లంపూడి, యు.కొత్తపల్లి, పిఠాపురం మండలాల్లోని మరో 100 గ్రామాల్లో అమూల్ డైరీ పాల సేకరణ కేంద్రాలు, మూడు బల్క్ చిల్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి అవసరమైన యంత్రాలను నెలకొల్పడం జరిగిందని, వీటి ట్రయల్ రన్ కూడా నిర్వహించామన్నారు. ఈ ప్రక్రియలో మహిళా పాడి రైతులు తమ పాలలో ఫ్యాట్, ఎస్.ఎన్.ఎఫ్ శాతం పరంగా ఇతర పాల సేకరణ కేంద్రాల కంటే ఎక్కవ రాబడి వచ్చి ఆనందం వ్యక్తం చేసారని ఆయన వెల్లడించారు. అమూల్ డైరీ నిర్ధారించిన రేట్ కు ప్రభుత్వం అదనంగా చెల్లించే 50 పైసలతో కలిపి లీటరు ఆవుపాలకు (3.50 ఫ్యాట్, 8.50